


# విశాల భారతి

6-02-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 35


# ఇదెక్కడి ఇచ్ఛంత్రం!

- ముున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ పాలిటిక్స్‌లో అనూహ్య మలుపు
- టీపీసీసీ విడుదల చేసిన కోఆర్డినేటర్ల జాబితాలో ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- ఆరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, ప్రకాష్ గౌడ్‌లకు పార్టీ బాధ్యతలు
- ఇటీవలే వీరి అనర్హత పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా ఉంటూనే కాంగ్రెస్ పనులు చేయడంపై చర్చ
- పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికల్లో ఈ వ్యూహం ఎటు దారితీస్తుందోనన్న ఉత్కంఠ




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే సెగలు పుడుతున్నాయి. గల్లీ నుంచి ఢిల్లీ దాకా అందరి కళ్లు ఇప్పుడు హైదరాబాద్ వైపే ఉన్నాయి. ఎందుకంటే ఇక్కడ జరుగుతున్న పొలిటికల్ గేమ్ నెక్స్ట్ లెవల్‌లో ఉంది. సాధారణంగా ఎన్నికల సమయంలో ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి జంపింగ్‌లు ఉండటం సహజమే కానీ, టెక్నికల్‌గా ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీ తరఫున ఎన్నికల కోఆర్డినేటర్లుగా బాధ్యతలు తీసుకోవడం అనేది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. టీపీసీసీ తాజాగా విడుదల చేసిన మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ల జాబితా చూశాక రాజకీయ విశ్లేషకులు కూడా ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఈ మొత్తం వ్యవహారంలో ముగ్గురు ఎమ్మెల్యేల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీని నిజామాబాద్ కార్పొరేషన్ బాధ్యతలు చూసుకోవాలని కాంగ్రెస్ ఆదేశించింది. అలాగే భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఇల్లందు మున్సిపాలిటీ బాధ్యతలు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు షాద్ నగర్ మున్సిపాలిటీ ఇంచార్జ్

మిగతా 2లో..

## బీఆర్ఎస్, బీజేపీది 'ఫెవికాల్' బంధం

- కరీంనగర్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- మున్సిపల్ అభివృద్ధికి రూ.17,442 కోట్లు ఖర్చు
- బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉన్నది 'ఫెవికాల్' బంధం
- కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకున్నారు
- మెట్రో, మూసీ నిధులపై కేంద్రం మొండిచేయి
- బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి 'అవయవదానం' చేసింది



02

## హనీ ట్రాప్ హబ్‌గా వంగపహాడ్

- వరంగల్ సమీపంలోని వంగపహాడ్ గ్రామం సోషల్ మీడియా సెన్సేషన్
- దశాబ్దాల నాటి పాడు వృత్తి మళ్లీ కొత్త రూపంలో మొదలైందన్న ప్రచారం
- ప్రభుత్వ పునరావాస కార్యక్రమాల తర్వాత కూడా మారని పరిస్థితులు
- విటులను ఆకర్షించి, బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న ముఠాలు
- గ్రామ యువతీ యువకుల పెళ్లిళ్లపై పడుతున్న మాయని మచ్చ
- పోలీసు కేసులు పెడతామంటూ బెదిరింపులు.. భయాందోళనలో బాధితులు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

చరిత్రలో కొన్ని గ్రామాల పేర్లు వినగానే ఒక రకమైన భావన కలుగుతుంది. అది మంచిదైతే గర్వంగా చెప్పుకుంటాం, కానీ అదే చెడ్డదైతే ఆ ఊరి పేరు ఎత్తడానికే అక్కడి ప్రజలు మొహమాటపడతారు. సరిగ్గా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటోంది ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వంగపహాడ్ గ్రామం. పబ్లిసిటీ పీక్స్‌లో ఉంటే అక్కడ కంటెంట్ వీక్‌గా

మిగతా 3లో..



## కాంగ్రెస్ దేశాన్ని సర్వనాశనం చేసింది

- రాజ్యసభలో కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ ప్రధాని
- ఈయూ, అమెరికాతో చారిత్రాత్మక ఒప్పందాలపై హర్షం
- విపక్షాల ఆందోళనతో ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానం

04

## తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025 ప్రారంభం

- గద్దర్ గౌరవార్థం తెలంగాణ ప్రభుత్వ సినీ పురస్కారాలు
- మధ్యాహ్నం 12 గంటలకు సినిమాల ప్రదర్శన షురూ
- ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ వేదికగా ప్రారంభోత్సవ వేడుక
- ముఖ్య అతిథులుగా భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- దిల్ రాజు సారథ్యంలో టీఎఫ్‌డీసీ పర్యవేక్షణ
- ఎంపికైన చిత్రాలకు గద్దర్ పేరిట అవార్డుల ప్రదానం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ మట్టి వాసనను, ఇక్కడి పోరాట పటిమను తన గొంతుతో ప్రపంచానికి చాటిచెప్పిన ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరు ఇకపై తెలుగు వెండితెరపై చిరస్థాయిగా నిలిచిపోనుంది. గతంలో ఉన్న నంది అవార్డుల

మిగతా 3లో..



## గ్రూప్1 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్

- గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు క్లీన్ చిట్
- సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేని కొట్టేసిన డివిజన్ బెంచ్
- 562 మంది అభ్యర్థుల భవిష్యత్తుకు లైన్ క్లియర్

04

## రెండేళ్లలో కేసీఆర్ సీఎం అవుతారు

- గజ్వేల్ గడ్డపై హరీశ్ రావు పొలిటికల్ పంచ్‌లు
- రెండేళ్లలో కేసీఆర్ మళ్ళీ సీఎం అవుతారు
- గజ్వేల్ ఆసుపత్రి మార్పును గుర్తుంచుకోండి
- కాంగ్రెస్ హామీలు గాలిలో కలిసిపోయాయి
- రైతుబంధు ఇవ్వకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు
- అభివృద్ధిలో కేసీఆర్‌తో పోటీ పడగలరా?



02




# గెలిపిస్తే రూ.500 కోట్లు తీసుకొస్తా

- గ్రామ పంచాయతీలకు రూ.259 కోట్లు విడుదల
- బీజేపీ గెలిస్తే రూ.500 కోట్ల నిధుల హామీ
- హుజూరాబాద్‌లో మినీ స్టేడియం నిర్మాణం
- కాంగ్రెస్ హయాంలో పన్నుల భారం భయం
- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర విమర్శలు
- ఢిల్లీ నుంచి నేరుగా నిధుల తెచ్చే ప్లాన్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హుజూరాబాద్ మున్సిపల్ ఎన్నికల వేడి ఇప్పుడు పీక్స్‌కి చేరింది. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ గురువారం హుజూరాబాద్‌లోని సూపర్ బజార్ చౌరస్తాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పొలిటికల్ హీట్‌ను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లారు. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, నిధుల లెక్కలతో జనం ముందుకు వచ్చారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల కోసం రూ.259 కోట్లు విడుదల చేసిందని గుర్తు చేస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే తెలంగాణకు మొదటి విడతగా మరో రూ.500 కోట్లు తీసుకొస్తామని బంపర్ ఆఫర్ ప్రకటించారు. ఈ లెక్కలు వింటుంటే ఈసారి ఎన్నికల రాజకీయం అంతా నిధుల చుట్టూనే తిరిగేలా కనిపిస్తోంది. బండి సంజయ్ తన స్పీచ్‌లో లోకల్ ఇష్యూస్‌ని గట్టిగానే టచ్ చేశారు. కేంద్రం నుంచి వందల కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కోసం తెచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సరిగ్గా వినియోగించుకోవడంలో ఫెయిల్ అయిందని మండిపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులకు కేంద్రం అత్యాధునిక పరికరాలను సమకూర్చినా, అక్కడ పని చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించడంలో రాష్ట్ర సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందని ఫైర్ అయ్యారు. ప్రజల ఆరోగ్యం విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని, మౌలిక వసతులు కల్పించడంలో అధికార పార్టీ వెనకబడి ఉందంటూ గట్టిగా నిలదీశారు. ఇది ఇప్పుడు లోకల్ గ్రౌండ్ లెవల్‌లో పెద్ద చర్చకు దారి తీస్తోంది.

గత పదేళ్ల కాలాన్ని విశ్లేషిస్తూ హుజూరాబాద్ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మారిందని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల నుంచి ఈ ప్రాంతానికి జరిగిన మేలు ఏమీ లేదని, కేవలం మాటలకే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు ఏమయ్యాయని సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదని, హుజూరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం కనీసం ఒక్క పైసా కూడా కేటాయించలేదని ఆరోపిస్తూ అధికార పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగిరితే హుజూరాబాద్ రూపురేఖలు మారిపోతాయని బండి సంజయ్ ప్రామిస్ చేశారు. ఇక్కడి యువత ఎప్పటి నుంచో కోరుకుంటున్న మినీ స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని ప్రోత్సహించేలా అత్యాధునిక వసతులతో స్టేడియం నిర్మిస్తామని చెప్పారు. ఒకవేళ పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే మాత్రం అభివృద్ధి మాట దేవుడెరుగు, సామాన్యుడిపై ట్యాక్సుల భారం మోపుతారని హెచ్చరించారు. మున్సిపల్ పన్నులు పెంచి జనం జేబులకు చిల్లు పెట్టడమే కాంగ్రెస్ నైజమని ఆయన విశ్లేషించారు.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండటం వల్ల రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవడం చాలా ఈజీ అని, దానికి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు పునాది కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీ నుంచి నేరుగా నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్‌ను ఒక మోడల్ టౌన్‌గా మారుస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేకపోయినా కేంద్ర పథకాల ద్వారా ఈ ప్రాంతాన్ని డెవలప్ చేస్తామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, డెవలప్‌మెంట్ కావాలా లేక పన్నుల భారం కావాలా అని తేల్చుకోవాలని కోరారు. బండి సంజయ్ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా తెగ ట్రెండ్ అవుతున్నాయి. హుజూరాబాద్ అంటేనే తెలంగాణ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అని, ఇక్కడ వచ్చే ఫలితం రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ప్రతి ఓటూ విలువైందని, కేవలం బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజల మనసుల్లో బలంగా నాటుకునేలా ప్రసంగించారు. కేంద్ర మంత్రి హోదాలో ఆయన ఇచ్చిన రూ.500 కోట్ల హామీ ఓటర్లను ఎంతవరకు ఆకర్షిస్తుందో చూడాలి. రాజకీయ విమర్శలు ఎలా ఉన్నా, నిధుల విడుదల, మౌలిక వసతుల కల్పనపై ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో మెయిన్ హైలైట్‌గా నిలిచాయి. మొత్తానికి బండి సంజయ్ హుజూరాబాద్ మున్సిపల్ వార్‌ను రక్తి కట్టించారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వైఫల్యాలను ఎండగడుతూనే, కేంద్రం ఇస్తున్న సాయాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. నిరుద్యోగ వృత్తి, రైతు రుణమాఫీ వంటి అంశాలను కూడా ప్రస్తావిస్తూ కాంగ్రెస్ మోసపూరిత రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే ప్రగతి పరుగులు పెడుతుందని, మున్సిపాలిటీలో కూడా బీజేపీ పీఠం దక్కించుకుంటే కేంద్రం నుంచి నేరుగా నిధుల ప్రవాహం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక నాయకత్వాన్ని బలపరచాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బండి సంజయ్ రాకతో హుజూరాబాద్ బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

హుజూరాబాద్ మున్సిపాలిటీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితిపై కూడా ఆయన దృష్టి సారించారు. వర్షం వస్తే చాలు లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయని, కనీసం మురుగునీటి పారుదల వ్యవస్థను కూడా సరిచేయలేని స్థితిలో ప్రస్తుత పాలకులు ఉన్నారని దుయ్యబట్టారు. స్వచ్ఛ భారత్ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి అధికారం ఇస్తే శాశ్వత పరిష్కారాలు చూపిస్తామని, ప్రతి ఇంటికీ మౌలిక వసతులు చేరువ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీలు ప్రజల్లోకి ఎంతవరకు వెళ్తాయో ఎన్నికల ఫలితాలే తేలుస్తాయి.

కాంగ్రెస్ నాయకులు ఎన్నికలప్పుడు మాత్రమే వస్తారని, సమస్యల పరిష్కారం కోసం పోరాడేది మాత్రం బీజేపీయేనని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో తనకున్న పలుకుబడిని ఉపయోగించి హుజూరాబాద్ ప్రాంతానికి స్పెషల్ ప్యాకేజీలు తెస్తానని మాట ఇచ్చారు. కేవలం ఓట్ల కోసమే తాను ఈ మాటలు చెప్పడం లేదని, తాను చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని కోరారు. బండి సంజయ్ చేసిన ఈ నిధుల ప్రకటన ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హుజూరాబాద్ అభివృద్ధి బాధ్యతను తాను భుజాన వేసుకుంటానని, కేంద్ర మంత్రిగా తన పరిధిలో ఉన్న అన్ని అధికారాలను ఉపయోగించి నిధులు మంజూరు చేయిస్తానని ప్రామిస్ చేశారు. అక్టోబర్ నాటికి ఇక్కడ మార్పు స్పష్టంగా కనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ క్యాడర్ అంతా ఇంటింటికీ వెళ్లి కేంద్ర పథకాలను వివరించాలని, ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని, హుజూరాబాద్ కోటపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని బండి సంజయ్ ధీమాగా ప్రసంగాన్ని ముగించారు.

## బీఆర్ఎస్, బీజేపీది 'ఫెవికాల్' బంధం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హీట్ మాములుగా లేదు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల వేళ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాలను ఎండగడుతూ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్ల అభివృద్ధి కోసం గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా రూ.17,442 కోట్లు ఖర్చు చేసిందని ఆయన గణంకాలతో సహా వివరించారు. ఈ నిధులన్నీ ప్రజల సంక్షేమం కోసమేనని, అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని సీఎం గట్టిగా హెచ్చరించారు. కరీంనగర్ గడ్డకు ఉన్న సెంటిమెంట్‌ను గుర్తు చేస్తూ సోనియా గాంధీ ఇక్కడి నుంచే తెలంగాణ ఇస్తామని మాట ఇచ్చారని రేవంత్ గుర్తు చేశారు.



ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయినా సరే, ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. అయితే ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపినా, ప్రజా తీర్పును గౌరవిస్తూ తాము బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఉన్నామని ఆయన తెలిపారు. పదేళ్ల పాటు ప్రజలు పన్నుల రూపంలో రూ.20 లక్షల కోట్లు ప్రభుత్వానికి చెల్లించినా, పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కూడా సరిగ్గా కట్టించలేని అసమర్థ పాలన గతంలో సాగిందని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సాగుతుంటే కొందరు ఓర్వలేక విషం చిమ్ముతున్నారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఒకే కుటుంబం మొత్తం కలిసి దాడి చేస్తోందని, ఇది ప్రజాస్వామ్యానికే విరుద్ధమని ఆయన విమర్శించారు. ముఖ్యంగా పాలమూరు జిల్లా మున్సిపల్ ఎన్నికల కోసం బీజేపీ జాతీయ అధ్యక్షుడిని రప్పించడంపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వని వారు, మెట్రో రైలు పొడిగింపుకు సహకరించని వారు ఏ ముఖం పెట్టుకుని ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. బీజేపీ అగ్రనేతలందరినీ దింపినా రాష్ట్రంలో ఒక్క మున్సిపాలిటీ కూడా గెలవలేరని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో ఈ మున్సిపల్ ఎన్నికల్లో చూపిస్తామని, తమ అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయని ఆయన నమ్మకంగా చెప్పారు. మూసీ పునరుజ్జీవనం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు కేంద్రం నయా పైసా నిధులు ఇవ్వలేదని, రీజినల్ రింగ్ రోడ్డు విషయంలోనూ మాట తప్పారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల కోసం పోరాడుతున్న తమను అణచివేయాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారని, తమ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉన్న సంబంధాన్ని రేవంత్ రెడ్డి 'ఫెవికాల్' బంధంగా అభివర్ణించారు. గత లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తన ఉనికిని చాటుకోలేక బీజేపీకి 'అవయవదానం' చేసిందని ఎద్దేవా చేశారు. తమ ఓట్లు, సీట్లను బీజేపీకి ధారపోసి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపించిన ఘనత కేసీఆర్‌దేనని దుయ్యబట్టారు. ఎనిమిది చోట్ల డిపాజిట్లు కోల్పోయినా సరే, మేమే నంబర్ వన్ అని బీఆర్ఎస్ నేతలు రంకెలేయడం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు లోపల ఒక్కటేనని, బయటకు మాత్రం గొడవ పడుతున్నట్లు డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం కేవలం మూడేళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని ఆయన ఆవేదన చెందారు. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ నాయకులు తమ సొంత ఏటీఎంలా వాడుకున్నారని సాక్షాత్తూ ప్రధాని మోదీ, అమిత్ షా చెప్పారని గుర్తు చేశారు. మరి అంత అవినీతి జరిగిందని తెలిసినప్పుడు కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.

## రెండేళ్లలో కేసీఆర్ సీఎం అవుతారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. బీఆర్ఎస్ ట్రబుల్ షూటర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రచార బరిలోకి దిగి కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. గజ్వేల్ గడ్డ మీద నిలబడి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నాయి. ముఖ్యంగా కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయన చేసిన స్టేట్‌మెంట్ గులాబీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. కేవలం రెండేళ్ల సమయం మాత్రమే ఉందని, ఆ తర్వాత మళ్లీ మన పాలనే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ రాకతోనే ఆగిపోయిన అభివృద్ధి పనులన్నీ పరుగులు పెడతాయని ప్రజలకు భరోసా ఇచ్చారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే కానీ, హరీశ్ రావు ఈసారి వాస్తవాలను ఎండగడుతూ కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను టార్గెట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన మండిపడ్డారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మనల్ని కంటికి రెప్పలా చూసుకునే వారికే ఓటు వేయాలని, అది కేవలం కారు గుర్తుకే సాధ్యమని విజ్ఞప్తి చేశారు.



గతం ఎలా ఉండేదో, ఇప్పుడు గజ్వేల్ ఎలా మారిందో ఒక్కసారి ఆలోచించాలని ప్రజలను కోరారు. అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తుంటే, అబద్ధపు ప్రచారాలను నమ్మవద్దని ఆయన సూచించారు. ఒకప్పటి గజ్వేల్ ఆసుపత్రి పరిస్థితిని గుర్తు చేస్తూ హరీశ్ రావు ఎమోషనల్ అయ్యారు. ఒకప్పుడు ఆసుపత్రి ఆవరణలో పందులు తిరుగుతూ అధ్వాన్నంగా ఉండేదని, కానీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక దాని రూపురేఖలే మారిపోయాయని చెప్పారు. ఇప్పుడు అది కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో ప్రజలకు వైద్యం అందిస్తోందని గుర్తు చేశారు. ఇలాంటి మార్పులు కేవలం విజన్ ఉన్న నాయకుడి వల్లే సాధ్యమవుతాయని, గజ్వేల్ ప్రజలు ఆ విషయాన్ని ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. మళ్ళీ కేసీఆర్ వస్తేనే ఇలాంటి మరిన్ని అద్భుతాలు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ ఇప్పుడు నీటి మూటల్లా మారిపోయాయని హరీశ్ రావు విమర్శించారు. భారీ ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, తీరా గద్దె నెక్కాక ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. బయట బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, సామాన్యులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం మౌనంగా ఉండటం సరికాదని దుయ్యబట్టారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని వారు ఓట్లు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మీద, బీఆర్ఎస్ నాయకుల మీద నోరు పారేసుకోవడమే రేవంత్ రెడ్డికి తెలిసిన ఏకైక విద్య అని ఆయన విమర్శించారు. కేవలం తిట్టడం వల్ల అభివృద్ధి జరగదని, ప్రజల కష్టాలు తీరవని హితవు పలికారు. రేవంత్ రెడ్డికి నిజంగా దమ్ముంటే, ధైర్యం ఉంటే అభివృద్ధి విషయంలో కేసీఆర్‌తో పోటీ పడాలని సవాల్ విసిరారు. ఎవరు ఎన్ని సంక్షేమ పథకాలు ఇచ్చారో, ఎవరు ఎన్ని మౌలిక వసతులు కల్పించారో చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. గడిచిన రెండున్నరేళ్ల కాలంలో గజ్వేల్‌లో ఒక్క కొత్త అభివృద్ధి పని కూడా జరగలేదని హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ హయాంలో మంజూరైన పనులనే ఇప్పుడు కొనసాగిస్తున్నారని, సొంతంగా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. గజ్వేల్ ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న వివక్ష దీనివల్ల స్పష్టమవుతోందని అన్నారు. ఎన్నికల వేళ వచ్చి ఓట్లు అడగడం తప్ప, గెలిచిన తర్వాత ఈ ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో వీరికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి, ఇప్పుడు కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ నెల 11వ తేదీ లోపు రైతులందరికీ రైతుబంధు జమ చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రైతుల కడుపు కొట్టే ఏ ప్రభుత్వం కూడా ఎక్కువ కాలం నిలబడలేదని ఆయన హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడి పోరాడేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. రాజకీయంగా విమర్శలు చేయడం వేరు, ప్రజలకు సేవ చేయడం వేరు అని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రతి గడపకూ సంక్షేమం అందిందని, కుల మతాలకు అతీతంగా అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, గ్యాస్ సిలిండర్ నుండి పెట్రోల్ వరకు అన్నీ భారంగా మారాయని అన్నారు. ఇలాంటి సమయంలో పేదలను ఆదుకోవాల్సింది పోయి, కేవలం రాజకీయ ప్రతీకారాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని దుయ్యబట్టారు. మార్పు కావాలని కోరుకున్న వారికి ఇప్పుడు అసలు నిజం అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. యువతకు కూడా హరీశ్ రావు కీలక సందేశం ఇచ్చారు. ఈ తరం కేవలం మాటలు నమ్మదని, పని చేసే వారికే ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను గమనించాలని, గజ్వేల్ ఐటి హబ్ కావాలన్నా, ఇక్కడ మరిన్ని ఉపాధి అవకాశాలు రావాలన్నా అది కేసీఆర్ విజన్‌తోనే సాధ్యమని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి కంటే గొడవలే ఎక్కువ కనిపిస్తున్నాయని, శాంతిభద్రతల విషయంలో కూడా రాజీ పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు బాగుండాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. చివరగా, గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ గెలుపు కేసీఆర్ నాయకత్వానికి బలమని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఇది నాంది కావాలని ఆకాంక్షించారు. గజ్వేల్ ప్రజల రుణం కేసీఆర్ తీర్చుకుంటారని, రెండేళ్ల తర్వాత మళ్ళీ మనమే అధికారంలోకి వచ్చి పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని ఆయన నొక్కి చెప్పారు. రేవంత్ రెడ్డి ఎన్ని కుతంత్రాలు చేసినా కేసీఆర్ క్రేజ్‌ను తగ్గించలేరని, ప్రజల గుండెల్లో ఆయన శాశ్వతంగా నిలిచి ఉంటారని హరీశ్ రావు తన ప్రసంగాన్ని ముగించారు.



Mobile: 9000333666
Phone: 040-24602484
24603718, 24602383
E-mail: bommaamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

| S No | PC Name | S No | Name of the Municipality | Coordinator |
|---|---|---|---|---|
| | | 99 | Miryalguda | Shri K. Raghuveer Reddy<br>Shri Potla Nageswara Rao |
| | | 100 | Nandikonda | Shri Maddi Srinivas Reddy |
| | | 101 | Huzurnagar | Shri Nuthi Srikanth Goud |
| | | 102 | Neredcherla | Shri Muttineni Veeraiah |
| | | 103 | Kodad | Shri E.Subba Rao |
| | | 104 | Suryapet | Shri Kotimreddy Vinay Reddy |
| 13 | Warangal | 105 | Parkal | Shri Marneni Ravinder Rao |
| | | 106 | Station Ghanpur | Smt. Bhemagani Soujanya Goud |
| | | 107 | Bhupalpally | Shri E. Varada Rajeshwara Rao |
| | | 108 | Thorrur | Smt. Kadiyam Kavya<br>Shri Kolanu Hanumantha Reddy |
| | | 109 | Wardhannapet | Shri Enagala Venkatarami Reddy |
| 14 | Mahabubabad | 110 | Dornakal | Shri Gadarla Ashok |
| | | 111 | Maripeda | Shri P. Balaram Naik |
| | | 112 | Kesamudram | Shri Venkata Ramana Dudam |
| | | 113 | Mahabubabad | Shri Ch. Venkatesh |
| | | 114 | Mulugu | Shri E.V. Srinivas Rao |
| | | 115 | Narsampet | Shri Dr. Puli Anil Kumar |
| | | 116 | Yellandu | Shri Tellam Venkat Rao |
| 15 | Khammam | 117 | **Kothagudem Corporation** | Shri Talluri Brahmaiah<br>Shri Balasani Laxminarayana<br>Shri S. Jagadishwar Rao |
| | | 118 | Edulapuram | Shri Katla Ranga Rao |
| | | 119 | Kalluru | Smt. M. Baby Swarna Kumari |
| | | 120 | Sattupalli | Shri M. Vijaya Babu |
| | | 121 | Madhira | Shri Rayala Nageshwara Rao |
| | | 122 | Wyra | Shri Naidu Satyanarayana |
| | | 123 | Aswaraopeta | Shri Nagandla Deepak Chowdary |

(B. Mahesh Kumar Goud, MLC)
President, Telangana Pradesh Congress Committee



Mobile: 9000333666
Phone: 040-24602484
24603718, 24602383
E-mail: bommaamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

| S No | PC Name | S No | Name of the Municipality | Coordinator |
|---|---|---|---|---|
| | | 63 | Mothkur | Smt. Bojja Sandhya Reddy |
| | | 64 | Alair | Smt. G. Sashikala Yadav Reddy |
| | | 65 | Yadagirigutta | Shri Madu Satyanarayana Goud |
| | | 66 | Chityal | Shri Gouri Satish |
| 9 | Chevella | 67 | Parigi | Shri Nandimalla Yadaiah Mudiraj |
| | | 68 | Tandur | Shri Bonthu Rammohan |
| | | 69 | Vikarabad | Shri Gajji Bhaskar Yadav |
| | | 70 | Chevella | Shri Narsareddy Bhupathi Reddy |
| | | 71 | Moinabad | Shri M.A. Faheem (Sangareddy) |
| | | 72 | Shankarpally | Smt. Bonthu Sridevi |
| 10 | Mahabubnagar | 73 | **Mahabubnagar Corporation** | Shri J. Anirudh Reddy |
| | | 74 | Kosgi | Shri Mungi Jaipal Reddy |
| | | 75 | Maddur | Shri Adam Raj Dekapati |
| | | 76 | Kodangal | Shri Nandimalla Yadaiah Mudiraj |
| | | 77 | Narayanapet | Shri Ch. Vamsichand Reddy |
| | | 78 | Amarchinta | Shri Prof. Katthi Venkata Swamy |
| | | 79 | Atmakur | Shri A. Janga Reddy |
| | | 80 | Makthal | Smt. Mothe Srilatha Reddy |
| | | 81 | Shadnagar | Shri T. Prakash Goud |
| | | 82 | Bhoothpur | Shri Mahesh Konagala |
| | | 83 | Devarakadra | Shri Chanagani Dayakar |
| 11 | Nagarkurnool | 84 | Alampur | Shri Shekshavali Achari |
| | | 85 | Ieeja | Dr. Kethoori Venkatesh |
| | | 86 | Gadwal | Shri S. Ramulu Naik |
| | | 87 | Waddepalle | Shri G. Harshavardhan Reddy |
| | | 88 | Kalwakurthy | Shri Malreddy Ram Reddy |
| | | 89 | Kollapur | Shri Sanem Srinivas Goud |
| | | 90 | Nagarkurnool | Shri Chikkudu Vamshikrishna |
| | | 91 | Kothakota | Shri Syed Nizamuddin |
| | | 92 | Pebbair | Shri Venkatesshwar Reddy,<br>Mbnr Corporator |
| | | 93 | Wanaparthy | Shri Sambhani Chandrashekar |
| | | 94 | Amangal | Smt. P. Vijaya Reddy |
| | Nalgonda | 95 | **Nalgonda Corporation** | Shri M.R.G. Vinod Reddy |
| | | 96 | Chandur | Shri Peesari Mahipal Reddy |
| | | 97 | Haliya | Shri Naga Sitaramulu |
| | | 98 | Devarakonda | Shri Kotnaka Thirupathi |



Mobile: 9000333666
Phone: 040-24602484
24603718, 24602383
E-mail: bommaamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

| S No | PC Name | S No | Name of the Municipality | Coordinator |
|---|---|---|---|---|
| | | 99 | Miryalguda | Shri K. Raghuveer Reddy<br>Shri Potla Nageswara Rao |
| | | 100 | Nandikonda | Shri Maddi Srinivas Reddy |
| | | 101 | Huzurnagar | Shri Nuthi Srikanth Goud |
| | | 102 | Neredcherla | Shri Muttineni Veeraiah |
| | | 103 | Kodad | Shri E.Subba Rao |
| | | 104 | Suryapet | Shri Kotimreddy Vinay Reddy |
| 13 | Warangal | 105 | Parkal | Shri Marneni Ravinder Rao |
| | | 106 | Station Ghanpur | Smt. Bhemagani Soujanya Goud |
| | | 107 | Bhupalpally | Shri E. Varada Rajeshwara Rao |
| | | 108 | Thorrur | Smt. Kadiyam Kavya<br>Shri Kolanu Hanumantha Reddy |
| | | 109 | Wardhannapet | Shri Enagala Venkatarami Reddy |
| 14 | Mahabubabad | 110 | Dornakal | Shri Gadarla Ashok |
| | | 111 | Maripeda | Shri P. Balaram Naik |
| | | 112 | Kesamudram | Shri Venkata Ramana Dudam |
| | | 113 | Mahabubabad | Shri Ch. Venkatesh |
| | | 114 | Mulugu | Shri E.V. Srinivas Rao |
| | | 115 | Narsampet | Shri Dr. Puli Anil Kumar |
| | | 116 | Yellandu | Shri Tellam Venkat Rao |
| 15 | Khammam | 117 | **Kothagudem Corporation** | Shri Talluri Brahmaiah<br>Shri Balasani Laxminarayana<br>Shri S. Jagadishwar Rao |
| | | 118 | Edulapuram | Shri Katla Ranga Rao |
| | | 119 | Kalluru | Smt. M. Baby Swarna Kumari |
| | | 120 | Sattupalli | Shri M. Vijaya Babu |
| | | 121 | Madhira | Shri Rayala Nageshwara Rao |
| | | 122 | Wyra | Shri Naidu Satyanarayana |
| | | 123 | Aswaraopeta | Shri Nagandla Deepak Chowdary |

(B. Mahesh Kumar Goud, MLC)
President, Telangana Pradesh Congress Committee

# ఇదెక్కడి ఇచ్ఛంత్రం!

మొదటిపేజీ తరువాయి

బాధ్యతలను టీపీసీసీ అప్పగించింది. వీరంతా అధికారికంగా ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కావడం ఇక్కడ అసలైన ట్విస్ట్. కారు గుర్తు మీద గెలిచి, ఇప్పుడు హస్తం పార్టీ అప్పగించిన బాధ్యతలను మోయడం సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోల్స్‌కు, చర్చలకు దారితీస్తోంది. ఇక ఈ వివాదానికి అసలు మూలం స్పీకర్ ఇచ్చిన తీర్పులో ఉంది. పార్టీ ఫిరాయించారని బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇటీవల సంచలన నిర్ణయం తీసుకున్నారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ మినహా మిగిలిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని ఆయన తేల్చిచెప్పారు. వారు ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని, వారిపై అనర్హత వేటు వేయలేమని క్లీన్ చిట్ ఇచ్చారు. స్పీకర్ తీర్పుతో ఊపిరి పీల్చుకున్న ఎమ్మెల్యేలకు, ఇప్పుడు టీపీసీసీ నేరుగా పార్టీ బాధ్యతలు అప్పగించడం ద్వారా తాము ఏ పార్టీ వైపు ఉన్నామో పరోక్షంగా చెప్పకనే చెప్పినట్లయింది. ఈ డెవలప్‌మెంట్ చూస్తుంటే తెలంగాణ కాంగ్రెస్ చాలా పక్కా ప్లానింగ్‌తో వెళ్తున్నట్లు కనిపిస్తోంది. ఒకవైపు చట్టపరమైన చిక్కులు రాకుండా స్పీకర్ ద్వారా క్లీన్ చిట్ ఇప్పించుకోవడం, మరోవైపు క్షేత్రస్థాయిలో వారిని పార్టీ బలోపేతానికి వాడుకోవడం వంటివి చూస్తుంటే రేవంత్ రెడ్డి మార్క్ పాలిటిక్స్ క్లియర్ గా అర్థమవుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలు అనేవి గ్రౌండ్ లెవల్ పాలిటిక్స్‌కు చాలా కీలకం. అటువంటి ఎన్నికల్లో అనుభవం ఉన్న ఎమ్మెల్యేలను కోఆర్డినేటర్లుగా పెట్టడం ద్వారా మున్సిపాలిటీల్లో పాగా వేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే ఇది ఎంతవరకు వర్కౌట్ అవుతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం ఈ పరిణామాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. చట్టం దృష్టిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలమని చెప్పుకుంటూ, కాంగ్రెస్ మీటింగ్‌లలో పాల్గొనడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇది నైతికంగా తప్పని, ప్రజలను మోసం చేయడమేనని గులాబీ దళం విమర్శిస్తోంది. కానీ రాజకీయాల్లో నీతి కంటే గెలుపే ముఖ్యం అనుకునే ఈ రోజుల్లో, ఇలాంటి విమర్శలను అధికార పార్టీ పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. పైగా ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు తమతమ నియోజకవర్గాల్లో మంచి పట్టున్న నేతలు కావడంతో, వారిని కాంగ్రెస్ వదులుకోవడానికి సిద్ధంగా లేదు.

మరోవైపు నిజామాబాద్, ఇల్లందు, షాద్ నగర్ వంటి ప్రాంతాల్లో స్థానిక కాంగ్రెస్ నేతలు కూడా ఈ నిర్ణయంతో కాస్త అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. బయటి నుంచి వచ్చిన వారికి, అది కూడా వేరే



పార్టీ ఎమ్మెల్యేలకు తమపై బాధ్యతలు అప్పగించడం ఏంటని కొందరు లోలోపల మధనపడుతున్నారు. కానీ అధిష్టానం నిర్ణయం కావడంతో ఎవరూ బయటకు మాట్లాడలేకపోతున్నారు. ఈ అంతర్గత విభేదాలను సర్దుబాటు చేసి, ఈ 'బీఆర్ఎస్' కోఆర్డినేటర్లు కాంగ్రెస్ అభ్యర్థులను ఎలా గెలిపిస్తారనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అతి పెద్ద ఆసక్తికర అంశం.

మున్సిపల్ ఎన్నికలు అంటే సాధారణంగా పార్టీ గుర్తులతో జరిగేవి. స్వతంత్ర అభ్యర్థుల కంటే పార్టీ క్యాడర్ బలంగా ఉన్న చోటే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇప్పుడు టీపీసీసీ వ్యూహం ప్రకారం, ఈ ఎమ్మెల్యేలు తమ పాత పార్టీ క్యాడర్‌ను కూడా కాంగ్రెస్ వైపు తిప్పుకునే అవకాశం ఉంది. అదే జరిగితే బీఆర్ఎస్‌కు క్షేత్రస్థాయిలో భారీ దెబ్బ తగిలే ప్రమాదం ఉంది. స్పీకర్ ఇచ్చిన క్లీన్ చిట్ ఈ ఎమ్మెల్యేలకు ఒక రక్షణ కవచంలా మారింది, దీనివల్ల వారు ఫిరాయింపుల నిరోధక చట్టం నుంచి తప్పించుకుంటూనే కాంగ్రెస్ అజెండాను అమలు చేస్తున్నారు. తెలంగాణ పాలిటిక్స్ ఇప్పుడు సరికొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తున్నాయి. ఒక పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూనే మరో పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేయడం అనేది మునుపెన్నడూ లేని వింత పరిస్థితి. ఇది ఓటర్లలో ఎలాంటి కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తుందో లేదా ప్రజలు దీన్ని లైట్ తీసుకుంటారో వేచి చూడాలి. ముఖ్యంగా యువత ఈ పరిణామాలను గమనిస్తూ సోషల్ మీడియాలో తమదైన శైలిలో స్పందిస్తున్నారు. సిద్ధాంతాల కంటే అధికారమే పరమావధిగా సాగుతున్న ఈ రాజకీయ చదరంగంలో ప్రతి ఎత్తుగడ చాలా కీలకంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ వ్యవహారం మరింత ముదిరేలా కనిపిస్తోంది. బీఆర్ఎస్ ఇప్పటికే స్పీకర్ తీర్పుపై కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉంది. టీపీసీసీ విడుదల చేసిన ఈ లేటెస్ట్ లిస్టును కోర్టులో ఆధారంగా చూపే అవకాశం కూడా లేకపోలేదు. పార్టీ మారినట్లు ఆధారాలు లేవని స్పీకర్ అంటే, పార్టీ బాధ్యతలు అప్పగించామని కాంగ్రెస్ అంటోంది. ఈ పరస్పర విరుద్ధమైన అంశాల మధ్య చట్టం తన పని తాను ఎలా చేసుకుపోతుందో చూడాలి. ఏదేమైనా మున్సిపల్ ఎన్నికల వేడి తెలంగాణలో పీక్స్‌కు చేరిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ భవిష్యత్ రాజకీయాలకు ఒక దిక్సూచిగా మారనున్నాయి. కాంగ్రెస్ వేసిన ఈ 'కోఆర్డినేటర్' ప్లాన్ క్లిక్ అయితే, భవిష్యత్తులో మరిన్ని జంపింగ్‌లు ఉండే అవకాశం ఉంది. అదే సమయంలో బీఆర్ఎస్ ఈ సవాలును ఎలా ఎదుర్కొంటుంది, తమ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పనులు చేస్తుంటే చూస్తూ ఊరుకుంటుందా లేక ప్రత్యామ్నాయ వ్యూహాలు రచిస్తుందా అనేది ఆసక్తికరం. మొత్తానికి తెలంగాణ పాలిటిక్స్ ఇప్పుడు ఒక సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తలపిస్తున్నాయి, ఇందులో క్లైమాక్స్ ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు.






# కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో దూసుకు వెళ్తున్న కారు

- ప్రచారంతో ఓటర్లను ఆకర్షిస్తున్న కనగాల
- పాల్వంచలోని 42వ డివిజన్లో విస్తృత ప్రచారం
- సీరియల్ నెంబర్ 6లోని కారు గుర్తుపై ఓటేయాలని అభ్యర్థన
- ప్రచారంలో బాలకృష్ణకు బ్రహ్మరథం పడుతున్న ఓటర్లు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, విశాలభారతి:**

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో కారు దూసుకెళ్తోంది. పాల్వంచ పట్టణంలోని 42వ డివిజన్లో కార్పొరేటర్‌గా బరిలో దిగిన కనగాల వెంకటేశ్వర్లు (బాలకృష్ణ) ఎన్నికల ప్రచారాన్ని తనదైన శైలిలో నిర్వహిస్తూ ముందుకు వెళుతున్నారు. సమీప అభ్యర్థులపై గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతూ డివిజన్లో విస్తృతంగా పర్యటిస్తున్నాడు. గడచిన 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ డివిజన్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్ల వద్దకు వెళుతున్నారు. మీలో ఒకడిగా ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలిసినవాడిగా మీకు సేవ చేయాలన్న లక్ష్యంతో కార్పొరేటర్‌గా పోటీలో ఉన్నానని, మీ దీవెనలు సదా నాకు తోడుగా ఉండాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నాడు. ప్రచారంలో ఆయన వెంట పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు రెట్టింపు ఉత్సాహంతో పాల్గొని ఆయన గెలుపును కాంక్షిస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ప్రచారానికి వెళ్లిన ఆయనకు ఓటర్లు సంపూర్ణ మద్దతును అందజేస్తున్నారు.

**కార్పొరేటర్‌గా ఎన్నికైతే 42వ డివిజన్‌ని మరింత అభివృద్ధి చేస్తా: కనగాల**

కొత్తగూడెం కార్పొరేషన్‌లోని పాల్వంచలో గల 42వ డివిజన్ అభ్యర్థిగా బరిలో ఉన్న తనను ప్రజా దీవెనలతో గెలిపిస్తే డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని కనగాల వెంకటేశ్వర్లు ప్రజలకు హామీ ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. బీ ఆ ర్ ఎ స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులు జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జ్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆశీస్సులతో బరిలోకి దిగిన తనను ప్రజలు ఆదరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తూనే ప్రతి ఒక్కరు 42 డివిజన్లో సీరియల్ నెంబర్ 6 లోని కారు గుర్తుపై అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు గడిచిన అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా కొనసాగిస్తున్న పరిపాలన ప్రజలందరూ చూస్తూనే ఉన్నారని, దాన్ని గమనంలో ఉంచుకొని అభివృద్ధికి బాటలు వేసే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకు ఓటర్లు కృషి చేయాలని ఆయన ప్రచారంలో దూసుకు వెళ్తున్నాడు.

## ప్రచారంలో కనగాలకు అడుగడుగునా నీరాజనాలు

**పాల్వంచ 42వ డివిజన్లో కార్పొరేటర్‌గా బరిలో ఉన్న కనగాల వెంకటేశ్వర్లు (బాలకృష్ణ) కు ప్రచారంలో ఆ డివిజన్ ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఉద్యమ స్ఫూర్తి, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన క్యాబినెట్లో కేసీఆర్ ఇక్కడ కొత్తగూడెం నియోజకవర్గంలో నుండి ప్రాతినిధ్యం వహించిన తర్వాత ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావు, తరువాత మంత్రిగా వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు పాల్వంచ సర్వతోముఖఅభివృద్ధికి చేసిన విశిష్టమైనకృషి ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికలకు మరింత దోహద పడతాయన్న ధీమాలో బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాన్ని ఉవ్వెత్తున నిర్వహిస్తుంది.**

## నిధితులను కఠినంగా శిక్షించాలి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**యువ న్యాయవాది స్వప్న కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత**

**మొయినాబాద్, విశాలభారతి:** కేతిరెడ్డిపల్లి గ్రామంలోని న్యాయవాది స్వప్న ఉదాంతం రాష్ట్ర ప్రజలకు మొత్తం బాధ కలిగిందని, అడ్డ బిడ్డ న్యాయవాదిగా చదివి ప్రాక్టీస్ చేసి రేపో మరో పెళ్లి చేసుకొన్నే అడ్డ బిడ్డను ఆస్తి తగదలతో సొంత కుటుంబ సభ్యులే హత్య చేయడం దారుణమని అన్నారు. స్వప్న హత్యను ఎవరుకూడా జీర్ణించుకోవడంలేదని తెలిపారు. పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. పోలీసులు చర్యలు తీసుకొని ఉంటే ఈ దారుణం జరిగేది కాదేమోనాన్ని తెలిపారు. ప్రభుత్వాని ఒకటే కోరుతున్న.. హైదరాబాద్ కుతవేట దూరంలో ఉన్న కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఇంత దారుణం జరిగిందంటే ఎంతో ఘోరమని తెలిపారు. దుండగులకు పోలీసులంటే భయం లేకుండా పోయిందని అన్నారు. హైదరాబాద్ నగరంలో దుండగులు రైపోలు చూపించి డబ్బులు లేకెళ్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళపై రోజు రోజుకు దారుణాలు పెరుగుతూ.. అడ్డబిడ్డలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. అడ్వకేట్ కు సంబంధించిన ఏ లాయర్కైన ప్రొటెక్షన్ యాక్ట్ చట్టంలో ఉంటుందని, దానిని సవరణ చేసి దాదాపూ రెండు సంవత్సరాల నుండి బిల్లు పాస్ కాకుండా అస్సెంబ్లీలో పెండింగ్లో పెట్టారని తెలిపారు. త్వరగా బిల్లును పాస్ చేయాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. యువ న్యాయవాది స్వప్న హత్యకు సంబంధించి రాష్ట్ర ముఖ్య మంత్రి వెంటనే స్పందించాలని అన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన నేరస్తులను జైల్లో పెట్టిన వారికి కఠినశిక్ష విధించాలని అన్నారు. లాయర్లు అందరూ కలిసి కోర్టులో ధర్నా చేయాలని సూచించారు. ఫస్ట్ ట్రాక్ కోర్టులో త్వరతగతిన శిక్ష పడాలని అన్నారు. మరో అడ్డబిడ్డలకు ఇలాంటి దారుణాలు జరగకుండా ఉండాలని, తెలిపారు. యువ న్యాయవాది స్వప్న కుటుంబానికి గ్రామస్థులలో కలిసి అండగా ఉంటామాని అన్నారు.

## హిమాయత్ సాగర్‌లో ఉద్రిక్తత

**నిర్మాణంలో ఉన్న హనుమాన్ ఆలయ షట్టర్లను కూల్చివేత**

**రాజేంద్రనగర్, విశాలభారతి :** హిమాయత్ సాగర్ గ్రామంలో ఉద్రిక్తత నిర్మాణంలో ఉన్న హనుమాన్ ఆలయ షట్టర్లను కూల్చివేతతో ఆందోళన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ సాగర్ గ్రామంలో గురువారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గ్రామంలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయం సమీపంలో ఉన్న మూడు షట్టర్లను రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ అధికారులు కూల్చివేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ కమిటీలోని ఓ నాయకుడు ఏకపక్షంగా వ్యవహరిస్తూ పెత్తనం చెలాయిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి తీవ్ర ఒత్తిడి చేయడంతో గురువారం ఉదయం సుమారు ఐదు గంటల సమయంలో సర్కిల్ అధికారులు రంగంలోకి దిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ పక్కన నిర్మిస్తున్న సెట్లకు సంబంధించిన బేస్ మెటీరియల్‌ను కూల్చివేయడంతో గ్రామంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. హిమాయత్ సాగర్ గ్రామంలో కొందరు ఉద్దేశపూర్వకంగా చిచ్చు పెడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఒత్తిడితోనే మున్సిపల్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారని గ్రామస్తులు ఆరోపించారు. బండ్లగూడ జాగిర్ పరిధిలో అనుమతులు లేకుండా వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ, అధికారులు వాటిపై కళ్లుమూసుకుని ఉండి ఆలయ నిర్మాణ విషయంలో మాత్రమే అత్యుత్సాహం ప్రదర్శించారని గ్రామస్తులు ధ్వజమెత్తారు. అధికారులకు నిజంగా చిత్తశుద్ధి, అంకితభావం ఉంటే అన్ని అక్రమ నిర్మాణాలపై సమానంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.





## తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025 ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**

స్థానంలో మన సంస్కృతికి, మన ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలంగాణ ప్రభుత్వం 'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టింది. ప్రజా కళలకు పెద్దపీట వేస్తూ, సినిమా రంగాన్ని ప్రోత్సహించాలనే గొప్ప సంకల్పంతో తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు టాలీవుడ్‌లో సరికొత్త వైబ్స్ తీసుకొస్తోంది. ఈ అవార్డుల ప్రక్రియలో అత్యంత కీలకమైన సినిమాల స్క్రీనింగ్ కార్యక్రమం ఫిబ్రవరి 6న హైదరాబాద్ నడిబొడ్డున ప్రారంభం కావడం విశేషం. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2లో ఉన్న ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ ఈ చారిత్రాత్మక ఘట్టానికి వేదికగా మారుతోంది. మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు ఈ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించబోతున్నారు. ఒక కళాకారుడి పేరు మీద అవార్డులు ఇవ్వడమంటే అది కేవలం ఒక పురస్కారం మాత్రమే కాదు, ఆయన పలికించిన అక్షరాలకు, ఆయన చేసిన పోరాటానికి ఇచ్చే అసలైన నివాళి అని చెప్పవచ్చు. ఈ స్క్రీనింగ్ ద్వారా అవార్డులకు అర్హమైన చిత్రాలను ఎంపిక చేసే ప్రక్రియ మొదలవుతుంది, ఇది ఒక రకంగా సినీ పండుగకు నాంది వంటిది. ఈ వేడుకకు పొలిటికల్ గ్లామర్‌తో పాటు గంభీరతను జోడిస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అలాగే రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ప్రభుత్వం ఈ అవార్డులను ఎంత సీరియస్‌గా తీసుకుందో వీరి రాక స్పష్టం చేస్తోంది. సినిమా రంగానికి ప్రభుత్వం ఇచ్చే భరోసాను, కళాకారులకు ఇచ్చే గౌరవాన్ని ఈ సందర్భంగా వారు చాటి చెప్పబోతున్నారు. గద్దర్ తన పాటలతో సమాజంలో తీసుకొచ్చిన మార్పును, ఇప్పుడు ఈ అవార్డుల ద్వారా సినిమా ఇండస్ట్రీలో తీసుకురావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. ఈ మొత్తం వ్యవహారాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) అత్యంత పకడ్బందీగా పర్యవేక్షిస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్, టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఈ అవార్డుల వేడుకను సక్సెస్ చేసే బాధ్యతను తన భుజాలపై వేసుకున్నారు. సినిమా మార్కెట్ నాడి తెలిసిన వ్యక్తిగా, గద్దర్ అవార్డులను జాతీయ స్థాయి గుర్తింపు వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ఆయన సారథ్యంలో జరుగుతున్న ఈ వేడుక కేవలం అవార్డుల ప్రధానోత్సవంగా మిగిలిపోకుండా, ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప వేదికగా మారబోతోంది. నేటి తరం యువతకు గద్దర్ అంటే ఒక లెజెండ్ అని తెలుసు కానీ, ఆయన పేరు మీద అవార్డులు రావడం అనేది ఒక ఎమోషనల్ కనెక్ట్. ఒకప్పుడు విప్లవ గీతాలతో జనాలను ఉర్రూతలూగించిన వ్యక్తి పేరుతో ఇప్పుడు సినీ అవార్డులు రావడం అనేది ట్రెండీగా మార్పును కోరుకునే వారికి ఒక గొప్ప సంకేతం. సినిమా అనేది కేవలం వినోదం మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత కూడా అని గుర్తు చేసేలా ఈ అవార్డుల కేటగిరీలు ఉండబోతున్నాయి.



కళాకారుల శ్రమకు తగిన గుర్తింపును, పారదర్శకమైన పద్ధతిలో అందించడమే ఈ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ అసలు సిసలైన లక్ష్యం.

స్క్రీనింగ్ ప్రక్రియ ప్రారంభం కావడం అంటే ఇక అసలైన పోటీ మొదలైనట్లే. ఏయే సినిమాలు రేసులో నిలుస్తాయి, ఏ నటీనటులు గద్దర్ అవార్డును ముద్దాడతారు అనే ఆసక్తి ఇండస్ట్రీ వర్గాల్లో పెరిగిపోయింది. ప్రభుత్వం నియమించిన జ్యూరీ సభ్యులు సినిమాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఉత్తమ ప్రతిభను ఎంపిక చేయనున్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో సాంకేతిక విలువల కంటే కథలోని బలం, సామాజిక అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని అందరూ ఆశిస్తున్నారు. అందుకే ఈసారి అవార్డుల రేసులో కమర్షియల్ సినిమాలతో పాటు చిన్న చిత్రాలు కూడా గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత మనకంటూ ఒక ప్రత్యేకమైన సినిమా గుర్తింపు ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకున్నారు. గద్దర్ అవార్డులు ఆ లోటును భర్తీ చేస్తూ మన నేల గొప్పదనాన్ని చాటిచెప్పనున్నాయి. కేవలం అవార్డులు ఇవ్వడమే కాకుండా, సినిమా పరిశ్రమలో కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయడానికి ఈ వేదికను ఉపయోగించుకోవాలని టీఎఫ్‌డీసీ భావిస్తోంది. ఇక్కడి కల్చర్, యాస, భాష ప్రతిబింబించే సినిమాలకు గద్దర్ అవార్డులు ఒక బూస్టింగ్ లాంటివి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. రేపటి ప్రారంభోత్సవంతో ఈ ప్రయాణం కొత్త పుంతలు తొక్కనుంది. సినిమాటోగ్రఫీ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ రంగంలోని సమస్యలను తెలుసుకుంటూనే, ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ, సినిమా ఇండస్ట్రీకి తెలంగాణ గడ్డ కేరాఫ్ అడ్రస్‌గా మారేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగే ఈ స్క్రీనింగ్ కార్యక్రమానికి ఇప్పటికే భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు.

## కాంగ్రెస్ పాలనలోనే గ్రామీణ రోడ్ల అభివృద్ధి

**మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి**

**డోర్నకల్ , విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామీణ రోడ్ల అభివృద్ధి కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెల్లి రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం గిరిపురం గ్రామ సర్పంచ్ నీలా సైదులు నాయక్ ఆధ్వర్యంలో ఇటుకలగడ్డ తండా నందు సిసి రోడ్డు ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ గత 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో ఏ గ్రామానికి కూడా సీసీ రోడ్డు మంజూరు కాలేదని, గడిచిన రెండు సంవత్సరాల్లోనే మండలంలోని వివిధ గ్రామాలకు కొన్ని వేల కోట్లతో సీసీ రోడ్లు మంజూరు చేయించిన ఘనత డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి



నాయక్,ఎలమంచిలి తండా సర్పంచ్ బద్రు నాయక్, వార్డు మెంబర్ బాదావత్ జనార్ధన్, గిరిపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు వీరన్న, మహేష్, భూక్యా మదన్, మాజీ ఉపసర్పంచ్ సురేష్, షరీఫ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనీ ట్రాప్ హబ్‌గా వంగపహాడ్

**మొదటిపేజీ తరువాయి**

ఉంటుందని ఒక సామెత ఉంది. కానీ, వంగపహాడ్ విషయంలో అది అచ్చు గుద్దినట్టు సరిపోతుంది. బయటకు ఒకలా కనిపిస్తూ, లోపల మరోలా సాగుతున్న ఈ గ్రామం తీరు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దశాబ్దాల క్రితం మొదలైన ఒక పాడు వృత్తి ఈ ఊరిని ఇప్పటికీ వెంటాడుతూనే ఉండటం విషాదకరం. ఒకప్పుడు ఈ గ్రామం పడుపు వృత్తికి నిలయంగా ఉండేది. పరిస్థితుల ప్రభావమో లేక ఆర్థిక ఇబ్బందులో తెలియదు కానీ, అప్పట్లో చాలామంది మహిళలు అనివార్యంగా ఈ వృత్తిలోకి అడుగుపెట్టారు. కాలక్రమేణా ఆ ఊరి పేరు వినగానే ఒక రకమైన చిన్నచూపు ఏర్పడింది. ఫలితంగా ఆ ఊరి యువకులకు పిల్లనివ్వడానికి ఎవరూ ముందుకు రాకపోవడం, ఆ ఊరి అమ్మాయిలను పెళ్లి చేసుకోవడానికి పక్క ఊర్ల వారు వెనకాడటం వంటి సామాజిక సమస్యలు తలెత్తాయి. గౌరవప్రదంగా బతకాలని ఉన్నా, ఆ ముద్ర కారణంగా గ్రామస్తులు ఎన్నో అవమానాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది గమనించిన ప్రభుత్వం ఒకప్పుడు గట్టి చర్యలే తీసుకుంది.

ప్రభుత్వం రంగంలోకి దిగి ఈ గ్రామం రూపురేఖలు మార్చాలని గట్టిగా నిర్ణయించుకుంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం, ఉపాధి అవకాశాలు కల్పించడం వంటివి చేపట్టింది. ముఖ్యంగా యువతకు చదువు ప్రాముఖ్యతను వివరిస్తూ, పాత వృత్తి వల్ల కలిగే అనారోగ్య సమస్యలు మరియు సామాజిక ఇబ్బందులపై అవగాహన కల్పించింది. అప్పట్లో ఎంతోమందికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు కూడా అందించారు. దీంతో అందరూ వంగపహాడ్ మారిపోయిందని, ఇకపై అక్కడ అంతా మంచి రోజులే ఉంటాయని భావించారు. కానీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఆ ఆశలన్నీ అడియాశలయ్యేలా కనిపిస్తున్నాయి.

ఇటీవల సోషల్ మీడియాలో వంగపహాడ్ కి సంబంధించి కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో అక్కడ జరుగుతున్న వ్యవహారాలు విస్తుపోయేలా చేస్తున్నాయి. ఊరి బయట రోడ్లపై మహిళలు అసభ్యకరమైన దుస్తులతో నిలబడి విటులను ఆకర్షిస్తున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పాత వృత్తి మళ్లీ పురుడు పోసుకుందని చెప్పడానికి ఇవే నిదర్శనం. అయితే ఇది కేవలం వ్యభిచారం మాత్రమే కాదు, దీని వెనుక ఒక పెద్ద క్రైమ్ నెట్‌వర్క్ కూడా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం దారిపోయే వారిని బుట్టలో వేసుకోవడమే కాకుండా, వారిని దోచుకోవడం కూడా ఇక్కడ సర్వసాధారణంగా



మారిపోయింది. అక్కడికి వెళ్లే విటులకు కోరుకున్న సుఖం దక్కకపోగా, జేబులకు చిల్లు పడుతోందని స్థానికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. కొంతమంది మహిళలు ఒక ముఠాగా ఏర్పడి, విటులను లోపలికి తీసుకెళ్లిన తర్వాత మాయ మాటలతో బురిడీ కొట్టిస్తున్నారని తెలుస్తోంది. వారి దగ్గర ఉన్న డబ్బులు, సెల్ ఫోన్లు లాక్కొని బయటకు పంపించేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఎవరైనా ఎదురుతిరిగి తమ డబ్బులు అడిగితే, తిరిగి వారిపైనే పోలీసు కేసులు పెడతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారట. మహిళా రక్షణ చట్టాలను అడ్డం పెట్టుకుని ఇక్కడ భారీ దోపిడీ దందా నడుస్తోందని సమాచారం. ఈ తరహా చీకటి వ్యాపారం వల్ల ఆ ఊరిలో గౌరవప్రదంగా బతికే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. మళ్లీ వంగపహాడ్ పేరు చెబితే చుట్టుపక్కల వారు అసహ్యించుకునే పరిస్థితి తలెత్తిందని వారు వాపోతున్నారు. యువత చదువుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని చూస్తున్నా, ఊరి మీద ఉన్న ఈ మచ్చ వారి కెరీర్‌కి అడ్డుగా మారుతోంది. ప్రభుత్వం కల్పించిన ఉపాధి మార్గాలను పక్కన పెట్టి, కొందరు వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో మళ్లీ పాత దారిలోకి వెళ్లడం మొత్తం గ్రామానికి తలవంపులు తెస్తోంది. ముఖ్యంగా యువత ఈ వ్యసనాల బారిన పడకుండా ఉండటం ఇప్పుడు పెద్ద సవాలుగా మారింది.

గతంలో పోలీసు నిఘా తీవ్రంగా ఉన్నప్పుడు ఈ పాడు పనులు దాదాపు ఆగిపోయాయి. కానీ ఇప్పుడు మళ్లీ పోలీసుల కళ్లు గప్పి లేదా వారి ఉదాసీనతను ఆసరాగా చేసుకుని ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. రాత్రి తొమ్మిది దాటితే చాలు వంగపహాడ్ రోడ్లపై దృశ్యాలు మారిపోతున్నాయి. యువతను తప్పుదోవ పట్టించేలా ఈ మహిళల ప్రవర్తన ఉంటోందని, ఇది కేవలం నైతిక సమస్య మాత్రమే కాదు, శాంతిభద్రతల సమస్య కూడా అని సామాజిక కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వీడియోలు కచ్చితంగా పోలీసుల దృష్టికి వెళ్లే ఉంటాయి, కానీ చర్యలు మాత్రం ఆశించిన స్థాయిలో లేవని విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుత జనరేషన్ కి ఇలాంటి వ్యవహారాలు చాలా ఆకర్షణీయంగా అనిపించవచ్చు కానీ, దీని వెనుక ఉన్న ప్రమాదాన్ని గుర్తించాల్సి ఉంది. కేవలం ఒక పూట సుఖం కోసం వెళ్లేవారు తమ ప్రాణాలను, పరువును పణంగా పెడుతున్నారు. హనీ ట్రాప్ తరహాలో సాగుతున్న ఈ దోపిడీలో చిక్కుకుంటే బయటపడటం అంత సులభం కాదు. జేబులు ఖాళీ అవ్వడమే కాకుండా, కేసులు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వంగపహాడ్ లో జరుగుతున్న ఈ పరిణామాలు కేవలం ఆ ఊరికి మాత్రమే పరిమితం కాకుండా, చుట్టుపక్కల ప్రాంతాలపై కూడా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయి. సమాజం ఎంత ముందుకు వెళ్తున్నా, వంగపహాడ్ వంటి గ్రామాలు మళ్లీ వెనక్కి వెళ్లడం చూస్తుంటే వ్యవస్థలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కౌన్సెలింగ్ ఇచ్చినా, ఆర్థిక సహాయం చేసినా మారని మనస్తత్వాల వల్ల నిజంగా కష్టపడి బతికే వారికి అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వం, పోలీసులు తక్షణమే స్పందించి, అక్కడ జరుగుతున్న ఈ దారుణాలకు అడ్డుకట్ట వేయాలి. కేవలం పైపైన తనిఖీలు చేయడం కాకుండా, మూలాల్లోకి వెళ్లి ఈ ముఠాల ఆట కట్టించాలి. లేదంటే వంగపహాడ్ పేరు వినగానే గౌరవం కాకుండా భయం, అసహ్యం కలిగే రోజులు మళ్లీ వచ్చేస్తాయి.

# కాంగ్రెస్ దేశాన్ని సర్వనాశనం చేసింది

- రాజ్యసభలో కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ ప్రధాని
- ఈయూ, అమెరికాతో చారిత్రాత్మక ఒప్పందాలపై హర్షం
- విపక్షాల ఆందోళనతో ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానం
- రాహుల్ గాంధీకి అవకాశం నిరాకరణతో సభలో రగడ
- రాజ్యసభలో విపక్ష నేత వయసుపై మోదీ చలోక్తులు
- ప్రధాని సీటును చుట్టుముట్టిన విపక్ష సభ్యులు



**విశాలభారతి, జాతీయం:**

ప్రస్తుతం దేశ రాజకీయాల్లో పార్లమెంట్ సమావేశాలు హాట్ టాపిక్ అయ్యాయి. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం ఒక రేంజ్‌లో ట్రెండ్ అవుతోంది. భారత్ సాధించిన అంతర్జాతీయ వాణిజ్య విజయాలను హైలైట్ చేస్తూనే, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఆయన ఎండగట్టారు. ముఖ్యంగా యూరోపియన్ యూనియన్, అమెరికాలతో కుదుర్చుకున్న కొత్త వాణిజ్య ఒప్పందాలు దేశ భవిష్యత్తును మార్చేస్తాయని, నేడు ప్రపంచ దేశాలన్నీ భారత్‌ను ఒక నమ్మకమైన పార్ట్నర్‌గా చూస్తున్నాయని మోదీ చాలా కాన్ఫిడెంట్‌గా ఉద్ఘాటించారు. గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి ఒప్పందాలు ఎందుకు సాధ్యం కాలేదని ప్రశ్నిస్తూ, అప్పట్లో విజన్ లేకపోవడమే దానికి కారణమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దడానికే తమ ప్రభుత్వానికి సగం టైం సరిపోతోందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వాణిజ్య ఒప్పందాల కంటే కుంభకోణాలకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేదని, బోఫోర్స్ వంటి ఘటనలే అందుకు నిదర్శనమని ఆయన విమర్శించారు. నేడు భారత్ 'ఫ్రాజిల్ ఫైవ్' నుంచి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా దూసుకుపోతోందని, గ్లోబల్ సౌత్ దేశాలకు భారత్ ఒక గొంతుకగా మారిందని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే విపక్షాల నిరసనల మధ్య కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై మోదీ సంధించిన వ్యంగ్యాస్త్రాలు సభలో నవ్వులు పూయించాయి, అదే సమయంలో రాజకీయ దుమారాన్ని కూడా రేపాయి.

రాజ్యసభలో సీన్ ఇలా ఉంటే, లోక్‌సభలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. అక్కడ విపక్షాల నిరసనలు మిన్నంటడంతో సభాపర్వం మొత్తం స్తంభించిపోయింది. ఎంతలా అంటే, గత 22 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని మోదీ సభకు రాకుండానే, చర్చకు సమాధానం ఇవ్వకుండానే ధన్యవాద తీర్మానాన్ని ఆమోదించాల్సి వచ్చింది. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేయడం, ముఖ్యంగా కాంగ్రెస్ మహిళా ఎంపీలు ప్రధాని సీటును చుట్టుముట్టే ప్రయత్నం చేయడంతో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా ప్రధానిని సభకు రావొద్దని తానే సూచించినట్లు స్పీకర్ వెల్లడించడం చర్చనీయాంశమైంది. ఈ మొత్తం గొడవకు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవనె రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం. ఈ పుస్తకంలోని కొన్ని వివాదాస్పద అంశాలను లోక్‌సభలో ప్రస్తావించేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నించగా, స్పీకర్ దానికి పర్మిషన్ ఇవ్వలేదు. ప్రచురితం కాని పుస్తకాన్ని సభలో కోట్ చేయడం రూల్స్‌కు విరుద్ధమని స్పీకర్ స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం భయపడుతోందని, అందుకే రాహుల్‌ను మాట్లాడనివ్వడం లేదని కాంగ్రెస్ సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించింది. సస్పెన్షన్‌కు గురైన ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ప్లకార్డులతో నిరసన తెలుపుతూ వాతావరణాన్ని మరింత వేడెక్కించారు.

మరోవైపు బీజేపీ ఎంపీ మనోజ్ తివారి చేసిన ఆరోపణలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. విపక్ష మహిళా ఎంపీలు ప్రధాని కుర్చీని చుట్టుముట్టడం వెనుక దాడి చేసే ఉద్దేశం ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదని, ప్రధానిని మాట్లాడనీయకుండా చేసే పక్కా ప్లాన్ అని బీజేపీ వర్గాలు మండిపడుతున్నాయి. అటు రాజ్యసభలో ప్రధాని ప్రసంగం జరుగుతున్నప్పుడే విపక్షాలు వాకౌట్ చేయడంపై మోదీ సెటైర్లు వేశారు. అలిసిపోయి వెళ్లిపోయారంటూ ఆయన చేసిన కామెంట్స్ విపక్షాలకు మంట పుట్టించాయి. ప్రధాని మోదీ తన ప్రసంగంలో భారత్ గ్లోబల్ ఇమేజ్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లారు. గతంలో భారత్‌తో వాణిజ్యం చేయడానికి ఇతర దేశాలు ఎందుకు వెనకడుగు వేసేవని ప్రశ్నిస్తూ, ఇప్పుడు పరిస్థితులు ఎలా మారాయో వివరించారు. దేశాభివృద్ధి పట్ల కాంగ్రెస్‌కు ఎప్పుడూ సరైన ప్లాన్ లేదని, కేవలం అధికారం కోసమే వారు పాకులాడారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో దేశ ప్రతిష్ట మసకబారిందని, ఆ మరకలను తుడిచేయడానికి తమ ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పించేలా కొత్త ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు.

రాజ్యసభలో మోదీ స్పీచ్ ఇస్తున్నప్పుడు సీనియర్ నాయకుడు ఖర్గేపై చేసిన కామెంట్స్ ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఖర్గే వయసును గౌరవిస్తూనే, ఆయన కూర్చుని కూడా నినాదాలు చేయవచ్చని, యువ ఎంపీలు మాత్రం నిలబడి కష్టపడాలని ఆయన చమత్కరించారు. ఈ మాటలకు అధికార పక్ష సభ్యులు డెస్కులు చరుస్తూ మద్దతు తెలపగా, విపక్షాలు మాత్రం ఇది అగౌరవపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇలా సభలో సీరియస్ పాలిటిక్స్‌తో పాటు సెటైర్ల వర్షం కూడా కురిసింది. మొత్తానికి ఈ బడ్జెట్ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య పంతాల పోరుగా మారిపోయాయి. లోక్‌సభలో గందరగోళం వల్ల ప్రధాని చేయాల్సిన స్పీచ్ వాయిదా పడటంపై రాజకీయ విశ్లేషకులు రకరకాలుగా స్పందిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలు జరగాల్సిన చోట ఇలా నిరసనలతో సభలు వాయిదా పడటం దురదృష్టకరమని స్పీకర్ ఓం బిర్లా వ్యాఖ్యానించారు. అగ్నిపథ్ స్కీమ్ గురించి నరవనె పుస్తకంలో ఉన్న అంశాలను ప్రభుత్వం దాచిపెట్టాలని చూస్తోందని రాహుల్ గాంధీ వర్గం ఆరోపిస్తుంటే, రూల్స్ పాటించని వారిని సమర్థించలేమని అధికార పక్షం కౌంటర్ ఇస్తోంది. ఈ వివాదం సోషల్ మీడియాలో కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.

## స్థానిక సమస్యలను పరిష్కరించాలి

- మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్



**సికింద్రాబాద్, విశాలభారతి:** న్యూ అశోక్ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద గత కొన్ని నెలలుగా నిరుపయోగంగా తుప్పు పట్టిన స్థంభం క్రింద పడిపోగా దాని స్థానంలో నూతన మినీ మాస్ట్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేయవలసిందిగా జోనల్ కమిషనర్ రవికిరణ్ కి వినతి పత్రం ద్వారా విన్నవించగా స్పందించిన జోనల్ కమిషనర్ మినీ మాస్ట్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేసినందున బస్తీ కమిటీ సభ్యులతో ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని స్వరూప గౌడ్ తెలిపారు. ఈ కూడలిలో దేవాలయం ఉన్నందున గత కొన్ని నెలలుగా చీకటి అలుముకొని రహదారి ఇరువైపులా అందాకారంగా మారి పాదచారులకు ఇబ్బందికరంగా ఉండేదని మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్ తెలిపారు. మందిరం యొక్క ప్రహరీ గోడకు ఆనుకొని ట్రాన్స్ ఫారం కిందికి ఉన్నందున అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలుపగా డి ఈ బ్రహ్మానందం గారికి తెలుపగా త్వరలో పనులు ప్రారంభిస్తామని ఎత్తు పెంచగలమని తెలిపారని స్వరూప గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుల రవి ప్రసాద్ గౌడ్, డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్, బస్తీ కమిటీ సభ్యులు ఓం ప్రకాష్, సతీష్, అనిల్,సాయి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులే సింగరేణి సంస్థకు మూలస్తంభాలు

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




**విశాలభారతి, గోదావరిఖని:** గోదావరిఖని అర్జీ వన్ ఓసిపి 5 లోగురువారం నిర్వహించిన కార్మికుల ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి కార్మికులను ఆత్మీయంగా పలకరించి, వారి క్షేమం,బొగ్గు గని పనివాతావరణం, సంక్షేమ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కార్మికులే సింగరేణి సంస్థకు మూలస్తంభాలని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక ఫోన్ కాల్ ఒక మెసేజ్ చాలు

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**విశాలాభారతి, గోదావరిఖని:** ఒక ఫోన్ కాల్ చేయండి. ఒక మెసేజ్ పంపండి. భయం వీడండి. ధైర్యంగా ఫిర్యాదు చేయండి. మహిళలు, బాలికల భద్రతకు భరోసాగా, అండగా రామగుండం షీ టీమ్స్ ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో మహిళలు,బాలికల భద్రత కోసం షీటీమ్స్ నిరంతరంగా సేవలు అందిస్తున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పోలీస్ శాఖపై,షీ టీమ్స్‌పై నమ్మకం,భరోసాతో మహిళలు,బాలికలు తమపై జరుగుతున్న వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయడానికి ముందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్‌లో ఒక షీ టీమ్, మంచిర్యాల జోన్ పరిధిలో రెండు షీ టీమ్స్ పనిచేస్తున్నాయి. మహిళలు,బాలికలు, పిల్లలను ఎవరు అయినా వేధిస్తే వెంటనే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.

## జనసేన పార్టీ ఇంటింటి ప్రచార జోరు

- గాజు గ్లాస్‌కు ఓటు వేయమని అభ్యర్థిస్తున్న జనసేన అభ్యర్థి గుండు స్వరూప



**చౌటప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీలోని 7వ వార్డు లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.అభ్యర్థి గుండు స్వరూప బ్యాలెట్ నెంబర్ 3 లో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించి మాకు అవకాశం ఇవ్వాలి అని ఓటర్ల ను కోరారు.నన్ను గెలిపించి మూడో వార్డు అభివృద్ధి చేయడంలో అవకాశం కల్పించండి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆముదాల పరమేశ్, పల్చం శ్రీకాంత్, కళ్లెట్ల రాజు,పీక ప్రవీణ్, గుండు శ్రీకాంత్, సంజయ్, కృష్ణా రెడ్డి, శివ రెడ్డి, బత్తిని గణేశ్,చిమకండ్ల మధు , మల్లెబోయిన పరమేశ్, నరేశ్, సుల్తాన్ రాజు, శివరామ్, ముద్దంగుల రవి , సాయి, విష్ణు, అజయ్, మహేశ్, జన సైనికులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**తిరుమలగిరి, విశాలభారతి :** ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన చర్యలో భాగంగా తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. బుధవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.సంబంధిత గుత్తేదారుకు భవన నిర్మాణ పనులు నాణ్యతతో ఎక్కడా రాజీ పడకుండా పనులు చేయాలని, అవసరమైతే ఎక్కువమంది పని వారిని పెట్టి భవనాన్ని త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, ఎంపీడీవో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఇరుముడి మహోత్సవం



**వలిగొండ, విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భవాని శంకర స్వామి వారి జ్యోతి ఇరుముడి మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బంధారపు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామివారి మహోత్సవ వేడుకలు భక్తుల మధ్య భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురుస్వామి సూరి సత్యనారాయణ గౌడ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవంలో స్వాములు మత్స్యగిరి మల్లేష్, బాబి, వెంకటేష్, మల్లయ్య, ఆనంద్, అరవింద్, సాయి, నితిన్, భాను, నందు, లింగస్వామి, బాలరాజు, హర్ష తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి ఓటర్‌కు ఓటరు స్లిప్పు అందజేయాలి



**విశాలభారతి, ఎన్ టి పి సి:** ప్రతి ఓటర్ కు ఓటరు స్లిప్పు అందజేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం ఎన్ టి పి సి , పి టి ఎస్ కాకతీయ కళ్యాణ మండపంలో అంగన్వాడీ టీచర్లు , మెప్మా ఆర్ పి లు వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు . రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబందించి సరాసరి 750 మంది ఓటర్ లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున మొత్తం 277 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓటరు స్లిప్పు పంపిణీ చేసినప్పుడు పోలింగ్ కేంద్రం చిరునామా కూడా సదరు ఓటర్ కు తెలియజేయాలని అన్నారు. అలాగే పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చేటప్పుడు ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకురావాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఓటర్ స్లిప్పులు దుర్వినియోగం కాకుండా ఉండడానికి విధుల్లో ఉన్న సిబ్బంది మాత్రమే ఇంటికి వెళ్ళి పంపిణీ చేయాలితప్పా ఇతరులకు ఇవ్వరాదని అన్నారు. పోలింగ్ శాతం పెరగడానికి ఓటరు స్లిప్పు కీలకమైనందున నిర్ణీత గడువులోగా పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు పద్మజా రాణి , సుజాత , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , శిక్షకులు స్వరూప్ చంద్ , కేడం శ్రీనివాస్ , జె. శ్రీనివాస్ , రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు శంకర్ రావు , ఖాజా , మెప్మా టి ఎం సి మౌనిక , ఆర్ ఓ లు , ఎ ఆర్ ఓ లు , సిఓ లు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి విశాలభారతి:** రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యురాలు తెలంగాణ మున్సిపల్ ఎన్నికల బీజేపీ ఇంచార్జ్ రేఖ గురువారం నాడు చేవెళ్ల మున్సిపాలిటిని సందర్శించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల బీజేపీ ఇంచార్జ్ (ప్రబారి), బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు,రేఖ శర్మతో కలిసి ఎన్నికల బరిలో ఉన్న బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులందరినీ కలుసుకొని చేవెళ్ల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.అనంతరం మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం పరిస్థితులపై, స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి ఎన్నికల వ్యూహాలపై చర్చించిన అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ విజయం సాధించడం ఖాయమని మున్సిపాలిటీని బీజేపీ ఖాతాలో వేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, చేవెళ్ల సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ గారు, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, అధ్యక్షులు అనంత్ రెడ్డి, బిజెపి యువ నాయకులు వైభవ్ రెడ్డి,బిజెపి వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రూప్-1 అభ్యర్థులకు బిగ్ రిలీఫ్

- గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు క్లీన్ చిట్
- సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేని కొట్టేసిన డివిజన్ బెంచ్
- 562 మంది అభ్యర్థుల భవిష్యత్తుకు లైన్ క్లియర్
- టీజీపీఎస్సీ నిర్వహణ పారదర్శకమేనని కోర్టు వెల్లడి
- ఆధారాలు లేని ఆరోపణలను తోసిపుచ్చిన ధర్మాసనం
- త్వరలోనే అభ్యర్థులకు శిక్షణ, విధుల్లో చేరే అవకాశం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో గత కొంతకాలంగా సాగుతున్న గ్రూప్1 నియామకాల సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెర పడింది. ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న 562 మంది అభ్యర్థులకు ఇది నిజంగానే ఒక మెగా రిలీఫ్ అని చెప్పాలి. రాష్ట్రంలో అత్యున్నత కేడర్ ఉద్యోగాల కోసం కష్టపడి చదివి, పరీక్షలు రాసి, సెలెక్ట్ అయిన అభ్యర్థుల కలలు ఇప్పుడు నిజమయ్యే దిశగా అడుగులు పడ్డాయి. కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలోనూ, అభ్యర్థుల మధ్య జరుగుతున్న సుదీర్ఘ చర్చలకు ఈ తీర్పుతో ముగింపు కార్డు పడింది. నిజానికి గ్రూప్1 పరీక్షల నిర్వహణ దగ్గరి నుండి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలోనూ ఏదో ఒక వివాదం చుట్టుముట్టడం మనం చూశాం. బయోమెట్రిక్ నిబంధనల అమలులో లోపాలు ఉన్నాయని, జవాబు పత్రాల మూల్యాంకనంలో పారదర్శకత లేదని కొందరు అభ్యర్థులు గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ గతంలో సంచలన తీర్పు ఇచ్చింది. ఏకంగా ఫలితాలను రద్దు చేస్తూ, మళ్లీ మూల్యాంకనం చేయాలని లేదా మళ్ళీ పరీక్ష నిర్వహించాలని ఆదేశించడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఆ సమయంలో నియామకాలపై స్టే విధిస్తూ కోర్టు తీసుకున్న నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది.

అయితే సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు ఎంపికైన అభ్యర్థులు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ముఖ్య న్యాయమూర్తి నేతృత్వంలోని ఈ ధర్మాసనం సుదీర్ఘంగా వాదనలు విని, క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలించింది. పరీక్షా నిర్వహణలో టీజీపీఎస్సీ అనుసరించిన విధానాలు నిబంధనలకు లోబడే ఉన్నాయని డివిజన్ బెంచ్ ప్రాథమికంగా గుర్తించింది. దీంతో సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో అభ్యర్థులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. అప్పుడే ప్రభుత్వం ఎంపికైన 562 మందికి నియామక పత్రాలను కూడా పంపిణీ చేయడం విశేషం. కానీ ఆ నియామక పత్రాల అందజేత కేవలం కోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటుందని కండిషన్ పెట్టడంతో అభ్యర్థుల్లో ఒక చిన్నపాటి టెన్షన్ ఎప్పుడూ ఉండేది. ఇప్పుడు ఆ టెన్షన్‌ను పూర్తిగా పటాపంచలు చేస్తూ హైకోర్టు తుది తీర్పును వెలువరించింది. టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్1 నియామకాలు పూర్తిగా సక్రమమైనవేనని కోర్టు స్పష్టం చేసింది. పరీక్ష పారదర్శకంగా జరిగిందని, అక్రమాలు జరిగినట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి చెప్పడం అభ్యర్థులకు అతిపెద్ద ఊరటనిచ్చింది. ఈ తీర్పుతో అభ్యర్థుల నైతిక విజయం ఖరారైందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ కేసులో ప్రతిపక్షాలు, విమర్శకులు చేసిన ఆరోపణలను కోర్టు తోసిపుచ్చింది. నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని వాదించిన వారి దగ్గర సరైన సాక్ష్యాలు లేవని ధర్మాసనం అభిప్రాయపడింది. కేవలం అనుమానాలతో వేల మంది అభ్యర్థుల భవిష్యత్తును, ప్రభుత్వ వ్యవస్థల విశ్వసనీయతను దెబ్బతీయలేమని ఈ తీర్పు ద్వారా స్పష్టమైంది. ఈ నిర్ణయం కేవలం 562 మంది అభ్యర్థులకే కాకుండా, భవిష్యత్తులో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతలో కూడా ఒక విధమైన నమ్మకాన్ని నింపింది. రాజ్యాంగబద్ధమైన సంస్థలు నిర్ణయాలు తీసుకునేటప్పుడు పక్కాగా ఉంటాయని నిరూపితమైంది. ప్రస్తుత జనరేషన్ అభ్యర్థులు చాలా ఏళ్లుగా నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తూ, కోచింగ్ సెంటర్లలో రాత్రింబవళ్లు శ్రమించారు. ఇలాంటి పరిస్థితుల్లో కోర్టు కేసులు, స్టేలు రావడం వల్ల వారిలో తీవ్ర మానసిక ఒత్తిడి పెరిగింది. ఇప్పుడు ఆ ఒత్తిడి నుండి వారికి విముక్తి లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పుతో ఇక ఉద్యోగ బాధ్యతలు చేపట్టడమే మిగిలి ఉంది. త్వరలోనే ఈ అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. శిక్షణ ముగిసిన వెంటనే వారు వివిధ శాఖల్లో కీలక అధికారుల హోదాలో విధుల్లో చేరబోతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రూప్1 స్థాయి నియామకాలు పూర్తి స్థాయిలో జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ రిక్రూట్‌మెంట్‌లో ఎంపికైన వారు రాష్ట్ర పాలనలో కీలక పాత్ర పోషించనున్నారు. డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీలు, సీటీఓలు వంటి హోదాల్లో వీరు బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రభుత్వం కూడా ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కృతనిశ్చయంతో ఉంది. కోర్టు వివాదాలు ముగిసిపోవడంతో పాలనలో కొత్త రక్తం ప్రవహిస్తుందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని సామాన్యులు సైతం ఆశిస్తున్నారు. ముఖ్యంగా డిజిటల్ యుగంలో సోషల్ మీడియాలో వస్తున్న పుకార్ల వల్ల కూడా ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. కానీ వాస్తవాలను, చట్టపరమైన నిబంధనలను మాత్రమే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని ఈ తీర్పు ద్వారా మరోసారి రుజువైంది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పారదర్శకతను ప్రశ్నించిన వారికి ఇది ఒక గట్టి సమాధానంగా నిలిచింది. అభ్యర్థులు కూడా తమపై వచ్చిన విమర్శలను పట్టించుకోకుండా తమ మెరిట్ మీద ఆధారపడి పోరాడారు. చివరకు న్యాయం వారి పక్షాన నిలబడటంతో అభ్యర్థుల ఇళ్లలో పండగ వాతావరణం నెలకొంది. ఈ తీర్పు ప్రభావం రాబోయే ఇతర గ్రూప్స్ పరీక్షలపై కూడా సానుకూలంగా ఉండే అవకాశం ఉంది. పెండింగ్‌లో ఉన్న ఇతర నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియలు కూడా వేగవంతం కావడానికి ఇది ఉత్ప్రేరకంగా మారుతుంది. ప్రభుత్వం కూడా ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఎలాంటి లీగల్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంది. ఏది ఏమైనా గ్రూప్1 అభ్యర్థులు పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం లభించింది. వారు పట్టుదలతో పోరాడి, న్యాయం కోసం వేచి చూసిన తీరు అభినందనీయం. ఇది కేవలం 562 మంది అభ్యర్థుల విజయం మాత్రమే కాదు, నిరుద్యోగ యువత నమ్మకం గెలిచిన సందర్భం. ఏళ్ల తరబడి సాగిన ఉత్కంఠకు ముగింపు పలకడం ద్వారా తెలంగాణ హైకోర్టు రాష్ట్ర పరిపాలనలో కొత్త జవజీవాలను నింపింది. త్వరలోనే ఈ ఆఫీసర్లందరూ ఫీల్డ్ లోకి వచ్చి ప్రజలకు సేవలు అందించడం ప్రారంభించనున్నారు.

# పుష్కరాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**విశాలభారతి, గోదావరిఖని:** గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలంలోని గోలివాడ, రామగుండం,మండలంలోని గోదావరిఖని సమ్మక్క సారలమ్మ టెంపుల్, రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ , మంథని గౌతమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు 30 వేల భక్తులు వస్తారనే అంచనాతో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద 50 శాతం వరకు శాశ్వత పనులు పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట, ఘాట్ నిర్మాణం పనులు ఉన్నాయని,స్థలం ఏర్పాటు మొదలగు పనులు రోజుకు లక్ష మంది భక్తులు వచ్చిన తట్టుకునేలా చేపట్టాలన్నారు. సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తు పనులు, బ్యారెజీ వద్ద రోడ్డు డబుల్ లైన్ చేయాలన్నారు.

మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద గోదావరి పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని , ఇక్కడ సురబండేశ్వర్ స్వామి టెంపుల్ నుండి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్ & ఔట్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ లు బి.గంగయ్య, సురేష్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఇ.వై.టీం. తః రీ ఖాన్, జై దీప్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు

- భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌లో 10న జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల ఎంపిక
- జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి



**భద్రాచలం ,విశాలభారతి:** గ్రామీణ స్థాయి క్రీడాకారుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన సీఎం కప్ లో భాగంగా ఈ నెల 10వ తారీఖున భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో ఎంపిక చేసుకున్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అందరూ కూడా ఈ యొక్క జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని, ఎంపిక పోటీల్లో సెలెక్ట్ అయి, స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజయం సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎక్కువ పతకాలు తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం కలదు. మరిన్ని వివరములకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి నెంబర్ 9966 588 688, 9642 120 130 లను సంప్రదించాలని తెలియజేశారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల, పలకల పంపిణీ



**పాల్వంచ, విశాలభారతి:** దంతెలబోర ప్రాథమికోన్నత పాఠశాల లో ఎర్ర బోరు నుంచి వచ్చే పిల్లలకు పలకలు మరియు నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెంపాటి వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన సమావేశం పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమికోన్నత పాఠశాల దంతెల బోర నకు ఎర్ర బోరు గ్రామం నుండి వచ్చే విద్యార్థులు పలకలు, నోటు పుస్తకాలు మరియు పెన్సిల్లు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సహకారంతో ఈరోజు 25 మంది పిల్లలకు నోటు పుస్తకాలు మరియు పలకలను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో దంతెల బోర గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండ్రు ప్రసాద్ మరియు ఉపసర్పంచ్ తటుకుల మల్లికార్జున్ రావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కొండ్రు ప్రసాద్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే విద్యా వైద్య సౌకర్యాలు బాగుండాలని ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులకు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా తన వంతు సహకారంగా అవసరమైన విషయాలు తెలియజేస్తే సహకరిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, యాదగిరి, రామేశ్వరి, ఈరు, భీము, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి



**కరకగూడెం, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో తీరని విషాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని తాటిగూడెం గ్రామానికి చెందిన చంద ప్రసాద్ (30) అనే యువ రైతు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రసాద్ తన వ్యవసాయ పొలానికి నీరు పెట్టడం కోసం మోటార్ వేయడానికి వెళ్లారు. ఈ క్రమంలో విద్యుత్ కనెక్షన్‌ను సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురయ్యారు. తీవ్రంగా గాయపడిన ప్రసాద్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. చేతికొచ్చిన కొడుకు కళ్లముందే విగతజీవిగా పడి ఉండటంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఊహించని ఈ ప్రమాదంతో తాటిగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. కష్టపడి పనిచేసే యువ రైతు మరణం పట్ల గ్రామస్థులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## గౌడ సంఘ నేతలకు ఘన సన్మానం

**రవీంద్రభారతిలో ఘనంగా సర్పంచ్ సన్మాన సభ**

**వలిగొండ, విశాలభారతి:** హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన సర్పంచ్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ హీరో సుమన్ గౌడ్ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతల మల్లేష్ గౌడ్, పంజాల జైహింద్ గౌడ్ తదితర గౌడ సంఘ నాయకులను ఘనంగా సన్మానించారు. అలాగే ఘనగాని మల్లేష్ గౌడ్, బత్తిని రాజు, రాగీరు మల్లేష్ గౌడ్తో పాటు యాదాద్రి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన గౌడ సర్పంచులను షీల్డ్‌లతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ నాయకులు, జిల్లా స్థాయి నేతలు, గౌడ సంఘం నాయకులు, అధిక సంఖ్యలో సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొని సభను విజయవంతం చేశారు. గౌడ సంఘం నాయకత్వానికి ఇది గర్వకారణంగా నిలిచిన ఘన ఘట్టమని సభలో పాల్గొన్న నాయకులు తెలిపారు.

## అశోక్ విజయాన్ని కాంక్షిస్తూ ముమ్మర ప్రచారం



**వికారాబాద్, విశాలభారతి:** పట్టణంలోని శివరామ్ నగర్ (32వ వార్డు) కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బాదం అనురాధ అశోక్ గెలుపును కాంక్షిస్తూ గురువారం సాయంత్రం మండల నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. మర్పల్లి మండల నాయకులు పాసియోద్దీన్, రాచన్న, మహేష్, బట్టు యాదయ్య, మన్నే పాండు, పసుల సురేష్ తదితరులు వార్డులోని ప్రతి గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు అయిన 'చేతి గుర్తు' కు ఓటు వేసి అనురాధ అశోక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధిస్తే వార్డు అభివృద్ధికి పెద్దపీట వేస్తారని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ శ్రేణుల రాకతో శివరామ్ నగర్‌లో ఎన్నికల వాతావరణం సందడిగా మారింది. ప్రజల నుండి సానుకూల స్పందన లభిస్తోందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**ఇన్చార్జి ఎంపీడీవో ముత్యాలరావు**

**అశ్వాపురం, విశాలభారతి :** బాల్య వివాహ నిర్మూలన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇన్చార్జి ఎంపీడీవో ముత్యాలరావు అన్నారు. గురువారం యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల మీద అవగాహన కోసం ఎంపీడీవో కార్యాలయానికి అపార రథంతోపాటు వచ్చినవారికి గ్రామాలలో వారు చేపట్టే ప్రచారంపై మరింత అవగాహన కల్పించారు. బాల్యవివాహాల మీద అందరికీ అవగాహన ఉండాలని, అలాగే బాల్యవివాహాలు చేసుకోవడం వలన ఆడపిల్లలకి ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయనే విషయాలను వివరించారు. బాల్య వివాహాలు చేసిన వారికి ప్రోత్సహించిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం శిక్షలు ఉంటాయన్నారు. అదేవిధంగా రూ. లక్ష వరకు జరిమానా తో పాటు రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష కూడా విధిస్తారని ఆయన తెలిపారు. ఎయిడ్ సంస్థ సహకారంతో ఈ ప్రచార రథం గ్రామాలలో విస్తృతంగా పల్లె ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వివాహ వయసు రాకుండానే బాల్యంలో పెళ్లిళ్లు చేసుకుంటే బాలికలకు అనేక రకమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. వివాహాలు చేసే వారికి 18 నుండి 21 ఏళ్లలోపు వయసు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యుడిసి పద్మావతి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబలైజర్స్ జ్యోతి ,మౌనిక పాల్గొనడం జరిగింది.




## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై అబ్జర్వర్ తనిఖీ



**మహబూబాబాద్, విశాలభారతి:** మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్ గురువారం కేసముద్రం, తొర్రూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కేసముద్రం మండలంలో పోలింగ్ స్టేషన్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం, ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తొర్రూరు మండల కేంద్రంలో కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. మున్సిపల్ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు అబ్జర్వర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి సిబ్బంది ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలు, పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల్లో సిబ్బందికి, ఓటర్లకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ తదితర శాఖల సిబ్బంది నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన మైక్ అనుమతులు, సభలు, వాహనాల అనుమతులు ముందస్తుగా తీసుకోవాలని, ఎన్నికల నియమావళి ప్రకారం అభ్యర్థులు వ్యవహరించేలా స్థానిక సిబ్బంది, మున్సిపల్ కమిషనర్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే మున్సిపల్ ఎన్నికలు జరిగే పరిధిలో సిబ్బందిని నియమించడంతో పాటు వారికి పలు దఫాల్లో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీల సమయంలో అబ్జర్వర్ వెంట స్థానిక మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సెక్రటరీపై చర్యలు తీసుకోవాలి



- సెక్రటరీ పి.నవనీత రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

**విశాలభారతి , అబ్దుల్లాపూర్మెట్:** గ్రామ స్వయం పాలనను ఖూనీ చేసేలా, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, రాజకీయ తొత్తుగా మారిన బండరావిరాల గ్రామ పంచాయతీ సెక్రటరీ పి.నవనీత రెడ్డిపై తక్షణమే సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడిన సెక్రటరీపై MPDOకు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బండ రావిర్యాల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయ జాతర నిర్వహణ విషయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో (10డిసెంబర్2025), కేవలం ఏడేండ్లలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, గ్రామసభ లేకుండా,ప్రజాభిప్రాయం తీసుకోకుండా, ఏ తీర్మానం లేకుండా దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకెళ్లేందుకు ఏకపక్షంగా లేఖ ఇవ్వడం అక్షరాలా ప్రజాస్వామ్యంపై దాడేనని విజయ్ కుమార్ మండిపడ్డారు. కొత్త ప్రభాకర్ గౌడ్ అడిగినంత మాత్రాన లేఖ ఇవ్వడం, ఆ లేఖకు సంబంధించిన ఆఫీస్ కాపీని రికార్డుల్లో భద్రపరచకపోవడం విధి నిర్వర్తనలో ఘోర వైఫల్యమని ఆరోపించారు. డిసెంబర్ 22, 2025న నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించినప్పటికీ, జనవరి 3, 2026న దేవాదాయ శాఖ నుంచి వచ్చిన అభ్యంతరాల నోటీసుపై గ్రామ పంచాయతీ స్టాంపు వేసి సంతకం చేసి, పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా దాచిపెట్టడం తీవ్ర అనైతిక చర్య అని పేర్కొన్నారు. పాలకవర్గం ఉన్నా రహస్యంగా వ్యవహరించడం ఆమె రాజకీయ పక్షపాతాన్ని స్పష్టంగా బయటపెడుతుందని విమర్శించారు.జాతర సన్నాహాల కోసం జనవరి 25న సర్పంచ్ సమావేశం ఏర్పాటు చేయగా, ఆయనను ప్రజల్లో అభాసుపాలు చేయాలనే కుట్రతో జనవరి 24 రాత్రి 10 గంటలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఒక చీకటి లేఖను వాట్సాప్ గ్రూపుల్లో విడుదల చేశారని ఆరోపించారు. మరుసటి రోజు జనవరి 26న జరిగిన గ్రామసభలో, సెక్రటరీ తనకు ఎలాంటి నోటీసులు రాలేదని చెప్పడం పచ్చి అబద్ధం అని, జనవరి 3న సంతకం చేసిన అధికారి 26న తెలియదని చెప్పడం మోసపూరిత వైఖరికి నిదర్శనం అని అన్నారు.దేవాలయ స్థలం వాస్తవానికి 500-600 గజాలు మాత్రమే ఉండగా, తప్పుడు లెక్కలతో 1200 గజాలుగా చూపి ఉన్నతాధికారులను సైతం మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్, వార్డు సభ్యులు కన్నె భరత్ యాదవ్, యేడవల్లి సుస్మిత రమేష్, ఏర్పుల హరికృష్ణ, గ్రామ సీనియర్ నాయకులు మొలుగు దానేష్, కావాడి దయాకర్ రెడ్డి, మంకిరి శ్రీనివాస్, కూర కృష్ణ ముదిరాజ్, కందికంటి దానేష్, కొండ రాజేష్ యాదవ్, గుండ్ల సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్‌లో న్యాయవాది దారుణ హత్య

- భూమి వివాదమే కారణం – నలుగురు నిందితుల అరెస్ట్

**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన న్యాయవాది హత్య కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ అధికారులు వెల్లడించారు. చేవెళ్ల కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న కుమారి గోటిక స్వప్నను ఆమె సొంత అన్నతో పాటు మరో ముగ్గురు కలిసి భూమి వివాదం నేపథ్యంలో అత్యంత కిరాతకంగా హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం... కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోటిక స్వప్నకు పూర్వీకుల నాలుగు ఎకరాల భూమి విషయంలో కుటుంబ సభ్యుల మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ భూమి కేతిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 339లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వివాదమే హత్యకు ప్రధాన కారణమని దర్యాప్తులో తేలింది. ఫిబ్రవరి 4న ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో గోటిక స్వప్న తన తల్లి గోటికతో కలిసి కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న తమ భూమిలో సర్వే పనులు నిర్వహించేందుకు వెళ్లింది. సర్వే పూర్తయ్యాక వెంకటాపూర్ నుంచి నక్కలపల్లి వైపు వెళ్లే రహదారిపై తిరిగి వస్తుండగా, ముందుగానే పథకం ప్రకారం వచ్చిన నిందితులు ఇన్నోవా కారుతో స్వప్నను ఢీకొట్టారు. దీంతో ఆమె రోడ్డు పక్కన ఉన్న గోతిలో పడిపోయింది. అనంతరం నిందితులు కర్రలు, రాళ్లతో ఆమెపై దాడి చేసి, కొడవలితో గొంతు కోసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర రక్తస్రావంతో స్వప్న అక్కడికక్కడే మృతి చెందింది. తన కుమార్తెను కాపాడేందుకు తల్లి ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని పోలీసులు పేర్కొన్నారు.

## మండలంలో పర్యటించిన ట్రైనీ కలెక్టర్



**అశ్వాపురం, విశాలభారతి:** మండలంలోని పాములపల్లి, మిట్టగూడెం, జగ్గారం, అశ్వాపురం గ్రామాలలో గురువారం ట్రైనీ కలెక్టర్, తహసిల్దార్ సౌరబ్ శర్మ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ దుకాణాల ద్వారా అందజేస్తున్న బియ్యం సరఫరాను పరిశీలించారు. అదేవిధంగా అర్హులైన రేషన్ కార్డుదారులకు బియ్యం అందుతున్న తీరును చౌక దుకాణాల వద్ద ఉన్న లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేషన్ డీలర్లతో మాట్లాడారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందాల్సిన రేషన్ సరుకులను క్రమం తప్పకుండా ప్రభుత్వ నిర్ణిత సమయం వరకు అందించేందుకు డీలర్లు కృషి చేయాలి అన్నారు. రేషన్ బియ్యం తీసుకునేవారు ప్రతి ప్రతి ఒక్కరు పేదవారినని సకాలంలో వారికి బియ్యం అందించకపోతే ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. దీంతో నిర్వాహకులు ఆయనకు ఇచ్చిన సమాధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. అలాగే మిట్టగూడెంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులకు అందుతున్న బోధనా అంశాలకు సంబంధించిన పలు విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మనిధర్ ఉన్నారు.

## సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వం లక్ష్యం



**నెమలి అనిల్ కుమార్**

**నాచారం, విశాలభారతి:** శక్తిసాయి నగర్ డివిజన్ ఏఈ స్పందన కలిసి కాలనీలలో విస్తృత పర్యటన శక్తిసాయి నగర్ డివిజన్ లోని బ్రహ్మపురి కాలనీ, మీనా నగర్ లో గత కొన్ని నెలలనుండి ఎదుర్కుంటున్న రోడ్డు మరియు డ్రైనేజీ సమస్య గూర్చి నిన్న కాలనీ పెద్దలతో కలిసి నెమలి అనిల్ కుమార్ బస్తీ బాట కార్యక్రమం నిర్వహించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది,స్పంచించిన అధికారులు మల్లాపూర్ ఏ.ఈ స్పందన మరియు బృందం కాలనీ లో పర్యటించి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రణాకిలను సిద్ధం చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మరియు నాయకులు పి. వీరస్వామి, కోయలకొండ రాజేష్, విజయ్ రెడ్డి, అన్వర్, రామ్మూర్తి గౌడ్, ప్రతాప్ రెడ్డి, సాయి పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం



**నాచారం, విశాలభారతి:** నాచారం డివిజన్ వి ఎస్ టి కాలనీ వాసి మహమ్మద్ షాహిన్ అనారోగ్య కారణాలతో నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు వారి చికిత్స ఖర్చు కోసం ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డిని సంప్రదించగా వారికి ఒక లక్ష ఇరవై వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ఏర్పాటు చేయించడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఈరోజు నాచారం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ మహమ్మద్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి
- ఆశా వర్కర్లకు రూ.26 వేల వేతనం, రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలి



**కాప్రా, విశాలభారతి:** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు లత పిలుపునిచ్చారు. గురువారం మల్లాపూర్ యు.పి.హెచ్.సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో కలిసి ఆరోగ్య కేంద్ర డాక్టర్‌కు తమ డిమాండ్లతో కూడిన మెమొరండంను సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు లత, సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఉన్నికృష్ణ లు మాట్లాడుతూ... ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం, తగిన వేతనం లేకపోవడం, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయాల్సిన పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కనీస హక్కులు కూడా కల్పించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.26,000, పెన్షన్ రూ.10,000 మంజూరు చేయాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌స్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ సమ్మె అవసరమని, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ యు.పి.హెచ్.సి ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**ముషీరాబాద్,విశాలభారతి:** విద్యుత్ లైన్ మెయింటెనెన్స్, చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల నిర్మాణ పనుల నేపథ్యంలో శుక్రవారం పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు అజమాబాద్ ఏడిఈ జి. నాగేశ్వరరావు ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వరకు సీఈ కాలనీ ఎటిఐ క్యాంపస్ పరిసర ప్రాంతాలు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బతుకమ్మ కుంట బాగ్ అంబర్పేట తిలక్ నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సప్లై ఉండబోదని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జ్యోతి రమేష్‌ను గెలిపించండి

- చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి



**చౌటుప్పల్ విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఉడుగు రమేష్ గౌడ్ ప్రచార జోరు సాగుతోంది. వార్డులోని శ్రీ కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని,వార్డులో అణువణువు తెలిసిన వ్యక్తిగా,తను ప్రతి సమస్యకు ముందుండి పరిష్కరించే వ్యక్తి అని, పాలకుడిగా కాదు ప్రజా సేవకుడిగా ఉంటాడని ఆయన తెలిపారు. తదనంతరం అభ్యర్థి ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ మాట్లాడుతూ,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో వార్డులో అన్ని సమస్యలను తన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, వార్డులోని ప్రతి సమస్య నా సమస్యగా భావిస్తూ వాటిని పరిష్కరిస్తానని వార్డులోని ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటుని చేతి గుర్తుకే వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అవార్డు మాజీ కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ,సిపిఐ పార్టీ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల మండ ప్రజలకు పోలీస్ శాఖ హెచ్చరిక





**దేవరప్పుల, విశాలభారతి:** మండల ప్రజలకు పోలీస్ శాఖ వారి తరపున తెలియ జేయునది ఏమనగా, చుట్టుపక్కల మండలాల్లో మరియు మన మండల శివారు గ్రామాల పరిధిలో పెద్దపులి సంచారం ఉన్నట్లు సమాచారం అందిందని, తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు రాత్రి వేళల్లో ఒంటరిగా బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించాలి, అలాగే పశువులను బయట పంట పొలాల్లో కాకుండా ఇంటికి సమీపంలోనే కట్టివేయాలని, సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గుంపులుగా వెళ్లడం మంచిదని, పేర్కొన్నారు. అటవీశాఖ అధికారుల సమాచారం మేరకు పెద్దపులి ఈరోజు నిర్మల గ్రామం మీదుగా, సంచరించి కుందారం గ్రామం మీదుగా రఘునాథపల్లి వైపు వెళ్లినట్లు తెలిపారు, కావున మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ సూచించారు.

## గౌడ సంఘ నేతలకు ఘన సన్మానం

- ఘనంగా సర్పంచ్ సన్మాన సభ



**వలిగొండ , విశాలభారతి:** హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన సర్పంచ్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ హీరో సుమన్ గౌడ్ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతల మల్లేష్ గౌడ్, పంజాల జైహింద్ గౌడ్ తదితర గౌడ సంఘ నాయకులను ఘనంగా సన్మానించారు. అలాగే ఘనగాని మల్లేష్ గౌడ్, బత్తిని రాజు, రాగీరు మల్లేష్ గౌడ్తో పాటు యాదాద్రి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన గౌడ సర్పంచులను షీల్డ్‌లతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ నాయకులు, జిల్లా స్థాయి నేతలు, గౌడ సంఘం నాయకులు, అధిక సంఖ్యలో సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొని సభను విజయవంతం చేశారు.గౌడ సంఘం నాయకత్వానికి ఇది గర్వకారణంగా నిలిచిన ఘన ఘట్టమని సభలో పాల్గొన్న నాయకులు తెలిపారు.

## సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను సన్మానం

- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సేన నాయకులు



**దేవరుప్పుల, విశాలభారతి:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సేన జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచ్ లకు,ఉపసర్పంచ్ లకు గౌడ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగానే దేవరుప్పుల మండలం లోని దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను ఘనంగా శాలువతో సన్మానించి షీల్డును అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సేన సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో సుప్రజ హాస్పిటల్ ఎండి డాక్టర్ శివ,విజయ్ గౌడ్,ఘనగాని మల్లేష్ గౌడ్,బత్తిని రాజు గౌడ్,జాజుల శ్రీనివాస్ గౌడ్,నూతి శ్రీకాంత్ గౌడ్,చెరుకు సుధాకర్ గౌడ్,రేఖ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయని ప్రారంభించిన మనాలి ఠాకూర్



**విశాలభారతి, గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, సతీమణి మనాలి ఠాకూర్ గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోతిపాటి స్వప్న ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీమతి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు దగ్గరగా ఉండే పార్టీ అని,ఈ కార్యాలయం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని త్వరిత పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు,రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేస్తున్న నిరంతర కృషిని ప్రజలకు వివరించారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మోతిపాటి స్వప్న ఆనంద్ కి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నం గౌడ్, విద్య,ప్రసాద్ సతీష్ స్వప్న వ్యాపారస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలింగ్ కేంద్ర్రాలనను పరిశీలించిన పెద్దపల్లి డీసీపీ




**విశాలభారతి, గోదావరిఖని:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డితో కలిసి పవర్ హౌస్ కాలనీ, సప్తగిరి కాలనీ, గంగనగర్, జీఎం కాలనీ, విద్యా నగర్,రామ్ నగర్, ఎల్ బి నగర్, తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలపై, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, సిబ్బంది కేటాయింపు వంటి అంశాలను డీసీపీ అధికారులతో చర్చించారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిబంధనలు ఖచ్చితంగా పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పై చేస్తున్న దుష్ప్రచారాలు మానుకోవాలి

- రామచంద్రనాయక్ పాలనపై ప్రజలకు పూర్తి అవగాహన ఉంది
- నీతి నిజాయితీకి నిలువెత్తు రూపం ఎమ్మెల్యే రామచంద్రునాయక్
- మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్



**మహబూబాబాద్ విశాలభారతి:** డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ పై కొందరు రాజకీయ ప్రత్యర్థులు కావాలని చేస్తున్న దుష్ప్రచారాలను తక్షణమే మానుకోవాలని మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎదురైన ఓటమి భయంతో, ప్రజల్లో తమ పరాజయాన్ని కప్పిపుచ్చుకునేందుకు కొందరు నాయకులు పేడ్ ఆర్టిస్టులను ముందుకు నెట్టి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. డాక్టర్ రామచంద్రునాయక్ ప్రజా పాలన తీరు ప్రజలకు బాగా తెలుసని, అభివృద్ధి విషయంలో రాజీ లేని నాయకుడిగా ఆయన ఇప్పటికే ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారని మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ తెలిపారు. మరిపెడ మండలం సహా నియోజకవర్గం మొత్తం అభివృద్ధి పథంలో నడుస్తుండటం ప్రత్యర్థులకు మింగుడుపడడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. గత పాలనలో నిరంకుశత్వం, నిర్లక్ష్యం తప్ప ప్రజలకు చేసిందేమీ లేని వారు, ఈరోజు నీతి నిజాయితీతో పాలన సాగిస్తున్న నాయకుడిపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ అన్నారు. రహదారులు, సాగునీటి వసతులు, సంక్షేమ పథకాల అమలు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం——ఇవన్నీ రామచంద్రనాయక్ గారి పాలనకు నిదర్శనాలని ఆయన పేర్కొన్నారు. డబ్బు, దౌర్జన్యంతో రాజకీయాలు చేసే సంస్కృతి నుంచి బయటకు వచ్చి, పనితనం ఆధారంగా గుర్తింపు ఇచ్చే రాజకీయ సంస్కృతిని డాక్టర్ రామచంద్రునాయక్ తీసుకొచ్చారని సుధాకర్ స్పష్టం చేశారు. నాలాంటి బలహీన వర్గాల కార్యకర్తలకు కూడా వారి పనితనం చూసి బాధ్యతాయుతమైన పదవులు ఇచ్చిన తీరు, ఆయన నీతి నిజాయితీకి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తోందన్నారు. రామచంద్రునాయక్ ప్రజల మధ్య ఉండే నాయకుడని, ప్రతి సమస్యపై స్పందించే గుణం ఉన్న వ్యక్తని, ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తున్నారని సుధాకర్ కొనియాడారు. అందుకే ఆయనపై జరుగుతున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మడం లేదని, నిజం ఎప్పటికైనా గెలుస్తుందని ప్రజలకు తెలుసన్న భావన స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. కావున రాజకీయ ప్రత్యర్థులు అబద్ధపు ప్రచారాలు మానుకుని, ప్రజల తీర్పును గౌరవించాలని సుధాకర్ హెచ్చరించారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం అనే మార్గంలో ముందుకు సాగుతున్న డాక్టర్ రామచంద్రునాయక్ నాయకత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని, రానున్న రోజుల్లో అది మరింత బలపడుతుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- ఏసిసి కార్యదర్శి విశ్వనాథన్
- పట్నం మహేందర్ రెడ్డి

**మొయినాబాద్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేసిన ఏఐసీసీ కార్యదర్శి, కాంచీపురం మాజీ ఎంపీ విశ్వనాథన్, శాసన మండలి లో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.హిమాయత్ నగర్ ఎన్టీఆర్ చౌరస్తా నుండి భారీ ర్యాలీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గొల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్ ,కంజర్ల భాస్కర్ ల తరపున గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసిన విశ్వనాథన్, పట్నం మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా విశ్వనాథన్, పట్నం మహేందర్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న ఆరు గ్యారెంటీ ల విజయాలతో ప్రభుత్వం విజయాలను సాధిస్తుందని మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం నమోదు చేస్తుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మున్సిపల్ ఎన్నికలతో పట్టణ ప్రాంతాల అభివృద్ధికి మరింత దహోదమవుతుందని వారు చెప్పారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు చెల్లా నరసింహారెడ్డి పిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్ కుమార్ యాదవ్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మాణ్యయ్య, జోరంపల్లి మహేందర్ రెడ్డి, కంచర్ల భాస్కర్, అశోక్ యాదవ్, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ శంఖారావం



- గడప గడపకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను పూసగుచ్చినట్లు వివరించాలి
- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యం – దండెం రాంరెడ్డి

**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా, బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రచారాన్ని ఉద్ధృతం చేసింది. ఈ క్రమంలో గురువారం రోజు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 14, 15, 16 వార్డుల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గల్లి గల్లి తిరిగే ప్రచారం కాదు... ప్రతి ఇంటి గడప తట్టే ప్రచారం జరగాలి. నేటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు పూసగుచ్చినట్లు వివరించాలి అని ఆయన పిలుపునిచ్చారు.గతంలో బిఆర్ఎస్ పాలనలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి వచ్చిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు ప్రజలకు ఇప్పటికీ గుర్తుండేలా వివరించాలని సూచించారు. రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, ఆసరా పెన్షన్లు, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు వంటి సంక్షేమ ఫలాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పును ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యంతో మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడిందని, హామీలు అమలు కాక ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను ప్రజల ముందు బలంగా ఉంచి, బిఆర్ఎస్ మాత్రమే అభివృద్ధి, సంక్షేమానికి నమ్మకమైన ప్రత్యామ్నాయమని నిరూపించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని స్పష్టం చేశారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలంటే ప్రతి వార్డు, ప్రతి బూత్‌లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, అభ్యర్థుల విజయం కోసం పార్టీ శక్తి మొత్తం కేంద్రీకరించాలని దండెం రాంరెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశం బిఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, రానున్న రోజుల్లో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రచారం మరింత వేగంగా కొనసాగనుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు




- శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ సుజాత నాయక్

**ఎల్బీనగర్, విశాలభారతి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటినుండి హస్తినాపురం డివిజన్ కు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీలో మూడు కోట్ల రూపాయలతో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి జితేందర్ రెడ్డి తో కలిసి గురువారం పనులను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అగ్రికల్చర్ కాలనీలో బీటీ రోడ్లు, సిసి రోడ్లు ముమ్మరంగా చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో ఎస్ ఎన్ డి పి నాలా పనులు, డ్రైనేజీ నిర్మాణ పనులు ,సీసీ రోడ్డు నిర్మాణ పనులు ,బిటి రోడ్డు నిర్మాణ పనులు, కొత్త కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా కాలనీలో అభివృద్ధి కోసం కాలనీవాసులు నిధులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనేక కాలనీలో పార్కుల అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు గురువారెడ్డి,శాస్త్రి, రాజశేఖర్ రెడ్డి,బుచ్చి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జ్యోతి,వనిత, శిల్ప, గాయత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నరసింహా, సతీష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## జన సంద్రంలోకి వన దేవతలు



**కరకగూడెం, విశాల భారతి న్యూస్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి పంచాయతీ కుర్నవల్లి పరిధిలోని సమ్మక్క సారలమ్మ జాతర వద్ద వన దేవతలు జన సంద్రంలోకి రానున్న తరుణంలో ఆలయం వద్ద పడిగెలు భక్తులు.

## గుండె జబ్బుతో తల్లి.. వింత జబ్బుతో కుమారుడు

- ఆస్పత్రి పాలైన నిరుపేద కుటుంబం.. సాయం కోసం ఎదురుచూపు



**పాల్వంచ, విశాలభారతి:** అసలే వారిది నిరుపేద కుటుంబం.. ఆపై మోయలేని భారంగా అనారోగ్య సమస్యలు వచ్చి పడ్డాయి. కూలి నాలీ చేసుకుని జీవించే ఆ కుటుంబాన్ని సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. తల్లి గుండె సంబంధిత వ్యాధితో పోరాటం చేస్తుంటే... కుమారుడికి మరో వింత అనారోగ్యంతో ఇద్దరు ఆసుపత్రి పాలయ్యారు. ఇది వారి కుటుంబంలో వెలుగు చూసిన హృదయ విచారకరమైన సంఘటన వెలుగు చూసింది. సరైన వైద్యం చేయించుకోవాలనుకున్న చేతిలో చిల్లి గవ్వలేకపోవడంతో మంచానికి పరిమితమయ్యారు.తమ వద్ద ఉన్న డబ్బులతో ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కానీ అసలైన వైద్యం అందాలంటే లక్షల ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో వారు బెంబేలెత్తిపోతున్నారు. ఎవరైనా సాయం చేయకపోతారా ఆపన్న హస్తము అందించి తమను ఆదుకోకపోతారా అని సాయం కోసం ఎదురుచూస్తున్నారు. పాల్వంచ మండలం పుల్లయ్య గూడెం గ్రామానికి చెందిన కాశీమల్ల కమలాకర్ అనే వ్యక్తి పెంకియాన్ ప్రాబ్లం అనగా శరీరంలో నీటి శాతం ఎక్కువై పల్స్ రేట్ పడిపోతూ ఉంటుంది. దీంతో తను మంచానికి పరిమితం అయ్యాడు. ఇలా ఇతనికి నాలుగోసారి జరిగిందని స్థానికులు చెప్తున్నారు. అతని తల్లి గుండె సమస్యతో బాధపడుతూ స్టంట్ వేయాలని ఆస్పత్రిలో చేర్పించారు. అయితే కూలినాలు చేసుకుంటేనే కానీ గడవని ఆ కుటుంబం పై పెనుబారంలా అనారోగ్య సమస్యలు వచ్చి పడ్డాయని స్థానికులు ఆవేదన చేరుతున్నారు. ఎవరైనా దాతలు ఉంటే ముందుకొచ్చి తమకు సహాయం అందించాలని వేడుకుంటున్నారు. 9010255365 నెంబర్కు ఫోన్ పే ద్వారా కమలాకర్ కు అందజేయాలని వారు కోరుకుంటున్నారు

## ఎన్నకల ప్రచారంలో పాల్గొన్న మనాలి ఠాకూర్



**విశాలభారతి, గోదావరిఖని:** రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, వారి సతీమణి మనాలి ఠాకూర్ ఈ రోజు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి కొమ్ము స్వప్న వేణు కి మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మమేకమై, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసంక్షేమ పథకాలు, రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేస్తున్న కృషిని వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్ము స్వప్న వేణు ని భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అలాగే మహిళలకు, యువతకు, పేద వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ స్థాయి నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యం

**బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌కు శంషాబాద్‌లో ఘన స్వాగతం**

**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** తెలంగాణలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలనే లక్ష్యంతో కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు, బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా తెలంగాణకు విచ్చేసిన శ్రీ నితిన్ నబిన్ కి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కార్యకర్తలతో కలిసి నితిన్ నబిన్ ని పుష్పగుచ్చాలతో స్వాగతించి అభినందనలు తెలిపారు.పార్టీ జెండాలతో, నినాదాలతో శంషాబాద్ విమానాశ్రయ పరిసరాలు ఉత్సాహభరిత వాతావరణంతో నిండిపోయాయి.నితిన్ నబిన్ తొలి తెలంగాణ పర్యటన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోందని, ఈ పర్యటన బీజేపీకి రాజకీయంగా కొత్త దిశను సూచిస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,హయత్‌నగర్ బీజేపీ నాయకులు సంఘీ అశోక్ సూర్య నాయక్, నరసింహ,కార్యకర్తలు, యువ మోర్చా ప్రతినిధులు, మహిళా మోర్చా శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలే లక్ష్యం

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్, బృందావన్ కాలనీలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పైపులైన్ పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్&సబ్, జిహెచ్‌ఎంసి అధికారులు, పార్టీ నాయకులు, స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడా నాణ్యతపై రాజీ పడబోమని, ఎలాంటి లోపాలు లేకుండా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఇకనైనా విమర్శలు చేసే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటలకే పరిమితం కాకుండా పనులు ఎలా చేస్తారో నేర్చుకోవాలని, మాటలు కాదు చేతలు చూపిస్తామని తెలిపారు. పనులపై అవగాహన లేకుండా చేస్తున్న వ్యాఖ్యలను సహించబోమని డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోద పాండు యాదవ్, రావుల భాస్కర్, సంతోష్ గౌడ్, బుచ్చి రెడ్డి, దయానంద్, సతీష్, శివరాజ్, రవి, మల్లికార్జున్, చెన్నప్ప, సదానంద్, సంజు, యాదగిరి, లడ్డు, బుగ్గయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కొరకు ఆశీర్వదించండి

- అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- శివరామ్ నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి బాదం అనురాధ అశోక్ జోరుగా ప్రచారం



**వికారాబాద్, విశాలభారతి:** అభివృద్ధి సంక్షేమం కొరకు చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శివరాం నగర్ కాలనీ 31వ వార్డులోని ప్రజలను బాదాం అనురాధ అశోక్ కుమార్ కోరారు. గురువారం వార్డులోని ప్రతి గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు అయిన 'చేతి గుర్తు' కు ఓటు వేసి అనురాధ అశోక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధిస్తే వార్డు అభివృద్ధికి పెద్దపీట వేస్తారని హామీ ఇచ్చారు. కాలనీలో ఏ సమస్యలు ఉన్నా పరిష్కారానికి ముందుండి పరిష్కరిస్తానన్నారు. కాలనీలో డ్రైనేజ్ మురిగినీరు వంటి తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ప్రజలు అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని, అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమ నీ పేర్కొన్నారు. కార్యక్రమంలో మర్పల్లి మండల నాయకులు పసియోద్దిన్, రాచన్న , మ హేష్, బట్టు యాదయ్య మన్నే పాండు, పసుల సురేష్, సురేష్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన మంత్రి డా. వివేక్ వెంకటస్వామి



**విశాలభారతి, మంథని:** మంథని పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామిరెడ్డి పార్థివ దేహానికి కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు డా. వివేక్ వెంకటస్వామి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాజకీయ రంగంలో చంద్రుపట్ల రామిరెడ్డి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని మంత్రి వివేక్ వెంకటస్వామి కొనియాడారు. మంథని ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన అకాల మరణం ప్రజలకు, అభిమానులకు తీరని లోటుగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్రుపట్ల రామిరెడ్డి గారికి చివరి వీడ్కోలు పలికారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**విశాలభారతి, అంతర్గం :** గురువారం అంతర్గం మండలం గోలివాడ గ్రామ శివారు లోని గోదావరి నది లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. అతని వయసు అందజా 35 నుండి 40 సంవత్సరాల మధ్య ఉంటుందని అతని ఒంటిపైన ఆకుపచ్చ రంగు ఫుల్ టి షర్ట్ దాని లోపల తెలుపు రంగు టి షర్ట్,లేత ఆకుపచ్చ జీన్స్ ప్యాంటు కుడి చేతికి 3 స్టార్ టాటూస్ ఎడమ చేతికి టి యం ఎన్ టాటూస్ వున్నాయి . పై వ్యక్తి గురించిన వివరాలు తెలిసినచో అంతర్గం పోలీస్ ఎస్ ఐ కి సెల్ నెంబర్ 8712656527. సమాచారం ఇవ్వగలరు.

# ఇండ్లు కోల్పోతున్న వారిని ఆదుకునేందుకు సిద్ధం

**భద్రకాళి మాఢవీధుల విషయమై అధికారులతో సమీక్షలో కలెక్టర్**



**విశాలభారతి, హనుమకొండ:** భద్రకాళి మాఢవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జీడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా, రెవెన్యూ, తదితర శాఖల అధికారులతో కలిసి భద్రకాళి మాడవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్లు కోల్పోతున్నవారు వారి అభిప్రాయాలను కలెక్టర్ కు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న తమకు మరొకచోట ఇండ్లు ఇవ్వాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, మైనింగ్ ఏడి రవిశంకర్, జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, జీడబ్ల్యూఎంసీ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఇతర అధికారులతో పాటు మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, ఇండ్ల నివాసులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డు.. గుదిబండల జీవితం

- సిసి రోడ్డు కోసం కురవి 5వ వార్డు ప్రజల డిమాండ్.
- ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కర్ణాటి మోహన్ రావు ఇంటి వరకు సమస్యే సమస్య
- రాత్రివేళ ప్రమాదాలు జారిపడుతున్న వృద్ధులు, విద్యార్థులు
- ఎంపిడివో కార్యాలయం నుంచి అత్తునూరి శ్రీను ఇంటి వరకు సిసి రోడ్డు అవసరం







**కురవి, విశాలభారతి:** కురవి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 5వ వార్డు ప్రజలు గుంతలతో నిండిన రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిసి రోడ్డు లేక రోజూ ప్రమాదాల మధ్య జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్య "తెలంగాణ లీడర్" ప్రతినిధి దృష్టికి రావడంతో గురువారం కాలనీ బజారు రోడ్డును పరిశీలించగా, రోడ్డు పూర్తిగా గుంతలతో అధ్వానంగా మారిందని స్థానికులు వాపోయారు. ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కర్ణాటి మోహన్‌రావు ఇంటి వరకు సిసి రోడ్డు లేక మట్టి రోడ్డు గుంతలతో నిండిపోయింది. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బజారుకు వెళ్లాలంటేనే భయం కలిగే పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు గుంతల కారణంగా రాత్రి వేళల్లో వృద్ధులు, బడి పిల్లలు జారిపడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు తెలిపారు. సరైన రోడ్డు లేక గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపిడివో కార్యాలయం నుంచి అత్తునూరి శ్రీను ఇంటి వరకు ఉన్న మట్టి రోడ్డును సిసి రోడ్డు చేస్తే 5, 6, 7, 8 వార్డుల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రోజువారీ రాకపోకలతో పాటు అత్యవసర సేవలకు కూడా ఈ రోడ్డు కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. శ్రీ వీరభద్రస్వామి జాతర సమయంలో మొగిలిచర్ల నుంచి వచ్చే భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలో పోలీసులు రాకపోకలను నియంత్రించినప్పుడు, ఎంపిడివో కార్యాలయం వరకు ఉన్న ఈ రోడ్డు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుందని గ్రామస్తులు సూచించారు. అత్తునూరి శ్రీను ఇంటి సమీపం నుంచి 5, 6వ వార్డుల వరకు సైడ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి, దాన్ని వద్దుల సురేందర్ రెడ్డి వ్యవసాయ పొలం సమీపంలోని పెద్ద చెరువు కాల్వకు కలిపితే డ్రైనేజీ సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని ప్రజలు తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే
- పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 19, 09, 10, 11 వార్డులలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. పలు వార్డులలో ఓటర్లను అభ్యర్థిస్తూ తదనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీ పదో వార్డ్ లో బొడిగే బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎండీ ఖదీర్,మారుపాక నరేష్ గౌడ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రేప రమ్య రాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,పార్టీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,పదో వార్డు నాయకులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి,పల్చం సత్యం ,పల్చం శీను,మహమ్మద్ చాంద్ పాషా,చింతల మహేందర్,ఎండి హాజీజ్,ఏ.శంకర్ పోలోజు శ్రీనివాసచారి,ఎరుకల సాయి గౌడ్,దీప నరేష్,కానుగు మధు,ఎండి సమీర్,భరత్,మెరుగు ప్రవీణ్,ఎక్కల దేవి,హరీష్ ఎండి ఆజం,రాచకొండ బన్నీ,దీప, సిద్ధార్థ అన్నం,కైరం కొండ శ్రీనివాస్,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**ఈ నెల ఏడవ తేదీన పరిగిలోని నారాయణపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ**

**వికారాబాద్ జిల్లా, విశాలభారతి:**

ఈ నెల ఏడవ తేదిన పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ గ్రామం లో నిర్వహించనున్న గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి భారీ బహిరంగ సభను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా నేడు సభా ప్రాంగణాన్ని మరియు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు సభ నిర్వహించనున్న స్థలం, ప్రముఖులు కూర్చునే డిరింగ్ భద్రతా ప్రాంతం, ప్రజలు కూర్చునే విభాగాలు, ప్రవేశ -నిష్క్రమణ మార్గాలు, అత్యవసర వాహనాల రాకపోకల మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి గారి రాక కోసం సిద్ధం చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించి, భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సభకు హాజరయ్యే అశేష జనవాహినిని దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, పాదచారుల సౌకర్యాలు, బారికేడింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్స్, అంబులెన్సులు, ఫైర్ సర్వీస్ సిబ్బంది అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బందోబస్తు స్కీమ్‌పై స్థానిక పోలీస్ అధికారులు మరియు ఇతర విభాగాలతో సమీక్ష నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణ, గుంపు నియంత్రణ వంటి అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతి అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయంతో కలసి పని చేయాలని స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా ముగిసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, ఏ.ఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బోయ శశి కుమార్ 6వ వర్ధంతి

**సందర్భంగా అన్నదాన కార్యక్రమం**

**చౌటుప్పల్, విశాలభారతి :** పట్టణ కేద్రంలోని బోయ శ శి కుమార్ 6వ వర్ధంతి ఘనం ఈ సందర్భంగా చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. తదనతరం గవర్నమెంట్ హాస్పిటల్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం బోయ శశికుమార్ 6వ వర్ధంతి జ్ఞాపకార్థంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం వారి తమ్ముళ్లు బోయ శరత్,కార్తీక్,సృజన్ భరద్వాజ్,చెల్లెళ్లు బోయ భార్గవి,సింధు జాశ్రీక అన్నప్రసాద వితరణ నిర్వహిచారు.హాస్పిటల్‌లో ఉన్న రోగులకు,వారి బంధువులకు,సిబ్బందికి భోజనం అందించడం జరిగింది.బోయ శశికుమార్ సామాజిక సేవలో ముందుండేవారని,వారి ఆశయాలను నెరవేర్చడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సాయి సేవ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుక్క అర్జున్,యానాల మధన్ రెడ్డి,ఎండి.ఖాదర్,నరేష్ చౌదరి,బోయ రాకేష్,సాయి సేవా ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే పరకాల పట్టణ అభివృద్ధి

**పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం.. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**విశాలభారతి, పరకాల:** కాంగ్రెస్ తోనే పరకాల పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో గురువారం రాత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించి వారు మాట్లాడారు.. గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వలన పరకాల పట్టణం అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురైందన్నారు. 14,15, 22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి అన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా రియాజ్, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తో కలిసి ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. అనంతరం 14వ,15వ, 22వ వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని, పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల పరకాల పట్టణ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని,ఒక ప్రత్యేకమైన డీపిఆర్ వ్యవస్థతో పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని అన్నారు.పరకాల పట్టణాన్ని విద్యా కేంద్రం అభివృద్ధి చేస్తున్నామని అందులో భాగంగానే యంగ్ ఇండియా అంటే గ్రేటెడ్ స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,టాస్క్ మరియు సెట్విన్ ద్వారా శిక్షణ ఇప్పించుట,రాజీవ్ యువ వికాస పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశములు,పరకాల మహిళా డైరీ,ప్రభుత్వ ఆసుపత్రి, త్రాగునీటి కోసం వాటర్ ట్యాంక్ తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.

# ట్రేడ్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జీడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి**



**విశాలభారతి, వరంగల్ టౌన్:** ట్రేడ్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లు చేపట్టాల్సిన అవసరం ఉందని జీడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ట్రేడ్ వసూళ్ల తీరు, పురోగతి పై శానిటేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ సానిటరీ ఇన్స్పెక్టర్ లు ట్రేడ్ వసూళ్లను పెంచాలని, ఆయా డివిజన్ లలో ట్రేడ్ వసూళ్ల కు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకొని అందుకు అనుగుణంగా ఒక మాసం లోనే వసూళ్లు చేసేలా చూడాలని అన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ లు వారి పరిధి లోని జవాన్ లతో మానిటరింగ్ చేసుకుంటూ రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైన్ ల క్లీన్ లను చేసుకొనే విధం గా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకొని పక్కా గా జరిగేలా చూడాలని చెప్పారు. గ్యాంగ్ వర్క్ లు నిర్వహించే క్రమం లో ఎన్ని గృహాలు ఉన్నాయో వాటికి అనుగుణం గా చేపట్టాలని అన్నారు. అర్బన్ మలేరియా విభాగానికి సంబంధించి ప్రతి డివిజన్ లలో వారి కార్యకలాపాలకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఖచ్చితం గా డివిజన్ లలో ఫాగింగ్, స్ప్రేయింగ్ తో పాటు ఇంటింటి సర్వే చేపట్టాలని, ఇందుకోసం వినియోగించే పరికరాలు, పనిముట్ల పని విధానం సరిగా ఉందో లేదో నిర్ధారించుకుంటు అన్ని రకాల ఫాగింగ్ జరపాలని, ఇందుకోసం నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసుకొని అమలు చేయాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, గోల్కొండ శ్రీనివాస్, నరేందర్, సూపరిండెంట్ దేవేందర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ లు హెల్త్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**విశాలభారతి, వరంగల్:** ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టితో బోధన చేయాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ నరేంద్రనగర్‌లోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు, సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తూ వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయా సబ్జెక్టు లలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో బోధన చేయాలని సూచించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని, లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతరం శ్రమించాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కిచెన్ గార్డెన్‌లో పెంచుతున్న కూరగాయల రకాలు, సాగు విధానం, నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించడంతో పాటు వ్యవసాయంపై అవగాహన కల్పించే విధంగా కిచెన్ గార్డెన్‌ను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల అవసరాలకు అనుగుణంగా ఆకుకూరలు, కూరగాయలను సాగు చేయాలని, సేంద్రియ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని చెప్పారు. కిచెన్ గార్డెన్ నిర్వహణలో విద్యార్థులను భాగస్వాములుగా చేయడం ద్వారా వారిలో శ్రమ విలువ, ప్రకృతి పట్ల బాధ్యతాభావం పెంపొందుతుందని పేర్కొన్నారు.

విశాల భారతి
CINEMA



# అలా జరగాలని కోరుకోండి!

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. పునర్జన్మలతో ముడిపడిన ఈ కథలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారని సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా దీపికా పడుకోన్ నటిస్తున్నది. కీలకమైన అతిథి పాత్రలో మృణాల్ ఠాకూర్ కనిపించనుందని ప్రచారం జరుగుతున్నది. ఈ భామ ఇప్పటికే షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నదని వార్తలొచ్చాయి. వీటిపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది మృణాల్ ఠాకూర్. అల్లు అర్జున్-అట్లీ ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతున్నది? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు మృణాల్ బదులిచ్చింది. 'నిజంగా నేను ఆ సినిమాలో నటిస్తున్నానా? అలాంటి అద్భుతం జరగాలని మీరు ప్రార్థించండి. ఒకవేళ ఈ వార్త నిజమైతే మనందరం సెలబ్రేట్ చేసుకుందాం' అంటూ కాస్త వ్యంగ్యంగా సమాధానమిచ్చింది. దీంతో ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌లో మృణాల్ ఠాకూర్ ఇంకా ఖరారు కాలేదని, ఇప్పటివరకు వచ్చిన వార్తలన్నీ పుకార్లేనని తేలిపోయింది. అయితే రెండో నాయిక పాత్ర కోసం జాన్వీకపూర్‌తో పాటు మృణాల్ పేరును చిత్ర బృందం పరిశీలిస్తున్నదని ఫిల్మ్‌నగర్ టాక్.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Madarapu Ashok. RNI No APTEL/2010/32877.